
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 29, సెప్టెంబర్ 2024 16 పేజీలు



భూగర్భ జలాల పరిరక్షణలో భాగంగా

# వాల్టా చట్టంపై అవగాహన చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరి ప్రభాతవార్త: భూగర్భ జలాల పరిరక్షణలో భాగంగా అవగాహన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అన్నారు. శనివారం కాన్ఫరెన్స్‌హాలులో ఆయన రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దారులు, మున్సిపల్ కమీషనర్లతో ధరణి, ప్రజావాణి దరఖాస్తుల, వాల్టా చట్టంపై సమీక్షించారు.

2లో...

# రైతులకు తప్పని తిప్పలు




2 లో..

అప్పుల చెల్లింపుల కోసం మళ్ళీ అప్పులు

టోకెన్‌ల విధానంలో రెన్యువల్ చేస్తున్న బ్యాంకులు

అదనపు మొత్తంపై కరువైన మార్గదర్శకాలు

భువనగిరి, ప్రభాతవార్త : రుణమాఫీ చెల్లింపుల వాయిదాల పర్వం వాయిదా పడుతూ వస్తుండడంతో వ్యవసాయ రైతాంగం చేతిలో చిల్లిగవ్వ లేక ఉసూరుమంటోంది. మరో రెండు రోజుల్లో పంటకాలం ముగుస్తున్న రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం అయ్యి రెండు నెలలు గడుస్తున్నా సాంకేతిక కారణాలతో ఆగిపోయిన రుణమాఫీ ప్రక్రియపై స్పష్టమైన మార్గదర్శకాలు కరువు అవ్వడంతో నిత్యం అనేకమంది రైతులు వ్యవసాయ శాఖ, బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు.



# అక్రమణదారుల్లో హైడ్రా మంటలు

2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రారంభమైన హైడ్రా మంటలు సూర్యాపేట జిల్లా కేంద్రానికి తాకాయి. గత నాలుగు రోజులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో హైడ్రాపై సర్వత్ర చర్చ కొనసాగుతుంది. సర్వే చేస్తున్న అధికారులకు ప్రజలు అడ్డుకుంటున్నారు. ఇంటి గోడలపై గుర్తులు పెట్టటాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇల్లు కూల్చవద్దని కోరుతున్నారు. ఏళ్లతరబడి నివాసముంటున్న తమ ఇల్లు కూల్చితే ఆందోళన చేపట్టి కలెక్టర్కు వినతి పత్రము అందజేశారు. వివిధ పార్టీల నాయకుల సైతం ప్రజలకు మద్దతుగా నిలుస్తున్నారు. సర్వే నిలిపివేయాలని, ఇళ్లను కూల్చవద్దని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు భయాందోళన చెందకుండా ఉండేందుకు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలుపుతున్నారు.

- సర్వే నిలిపి వేయాలని డిమాండ్
- ఇంటి గోడలు పై గుర్తులు వేయడం నిలిపివేయాలి
- ఇళ్ల సర్వేను అడ్డుకుంటున్న ప్రజలు
- ఇళ్లను కూల్చొద్దంటున్న ప్రజలు
- ఆక్రమణలపై ఆదేశాలు అందలేదంటున్న అధికారులు
- ప్రజలకు అండగా ఉంటామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, జగదీశ్వర్ రెడ్డి హామీ

# రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని

## కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



ప్రభాతవార్త, సూర్యాపేట : శనివారం పట్టణంలోని తాళ్లగడ్డ ఏరియాలోగల ప్రాంతీయ పశువైద్యశాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలను ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ పెంపుడు జంతువుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని, సూర్యాపేట మున్సిపాలిటీలో ఉన్న పెంపుడు కుక్కల యజమానులు తమ పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు.

2 లో..

## ఎస్సారెస్పీ కెనాల్ మట్టి అక్రమ వ్యాపారం

అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పట్టించుకోని ఎస్సారెస్పీ కెనాల్ ఇరిగేషన్ అధికారులు



9లో...

# అక్రమణదారుల్లో హైడ్రా మంటలు





మొదటి పేజి తరువాయి...

నాలుగు రోజులుగా నీటి పారుదల, రెవిన్యూ పురపాలక శాఖ అధికారులు ఇంటి గోడలపై గుర్తులు వేస్తుండడంతో ఆక్రమణదారుల్లో భయాందోళన మొదలైంది. ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాక అయోమయంలో పడ్డారు. అందరి మద్దతును కూడగడుతున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు కట్ట చుట్టుపక్కల నివాసముంటున్నవారు ఆందోళన చెందుతున్నారు. చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టిఎల్) పరిధిలో ఉన్న తమ ఇళ్లను హైదరాబాదులో జరిగిన విధంగా హైడ్రా చట్టాన్ని తెచ్చి కూల్చుతారేమోనని ఆందోళన మొదలైంది నాలుగైదు రోజులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో చెరువు కట్ట సమీపంలోని నెహ్రూనగర్, మానస నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు నిద్ర పట్టడం లేదు. ఆయా కాలనీలకు అధికారులు వచ్చి విచారణ జరుపుతుండగా అంతా ఒకచోట చేరి తమ ఇళ్ల జోలికి రావద్దని కోరుతున్నారు. సూర్యాపేట పట్టణంలోని సద్దుల చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో సుమారు 1500 లకు పైగా ఇళ్ల నిర్మాణాలు చేసి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. నాలుగు దశాబ్ధాలుగా వారంతా అక్కడే ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. సద్దుల చెరువు సమీపంలో 30, 42, 43, 13 వార్డులు ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్నాయి. ప్రధానంగా హైటెక్ బస్టాండ్, నెహ్రూ నగర్, మందుల బజార్, శ్రీ శ్రీ నగర్, ఇందిరానగర్, మానసనగర్‌తో పాటు జాతీయ రహదారి 65 పక్కన కూడా అక్రమ నిర్మాణాలు జరిగాయని అధికారులు భావిస్తున్నారు. నాలుగు రోజులుగా వారు చేస్తున్న విచారణలో పలు అంశాలు బట్ట బయలు కావడంతో త్వరలో ఏమి చేయనున్నారో వేచి చూడాలి. అధికారుల విచారణలో మాత్రం ఆక్రమణలు జరిగినట్లు స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. విచారణకు వచ్చిన అధికారులు మాత్రం కాలనీ వాసులు నుండి ప్రతిఘటన ఎదుర్కొంటున్నారు. సర్వేను అడ్డుకుంటున్నారు. ఇళ్లను కూల్చవద్దని వేడుకుంటున్నారు. అధికారులు మాత్రం ఇందుకు సంబంధించి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదు అంటున్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు. ఎఫ్‌టిఎల్ పరిధిలో ఎన్ని ఇల్లు ఉన్నాయి అనేది మాత్రమే సర్వే చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సర్వే నివేదికలకు ఉన్నతాధికారులకు అందజేస్తామని ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని రెవెన్యూ అధికారులు అంటున్నారు. సూర్యాపేట పట్టణంలోని 244, 245, 246, 247, 248, 254, 258 సర్వే నెంబర్లలో సద్దుల చెరువు 268 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదిరాను రాను చెరువు ఆక్రమణకు గురి కావడంతో పరిధి తగ్గింది. ఈ క్రమంలో అదికారులు చెరువు ఎంతవరకు ఉన్నదని విషయమై ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే పలు శాఖలు అధికారులు విచారణ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాల పేరుతో కూల్చివేయాలని చూస్తే సహించేది లేదని కాలనీల ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇది ఇలా ఉండగా పేదల ఇల్లు కూల్చవద్దని అఖిలపక్షం ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో 30, 42, 43 వార్డులకు చెందిన ప్రజలు శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. అన్ని అనుమతులతో ఉంటున్న తమన ఇళ్లగోడలపై గుర్తులు చేయడము సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అధికారుల సర్వే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లా కేంద్రముగా ఏర్పాటు చేసిన అనంతరము భూముల ధరలు పెరిగాయి. ఈ క్రమంలో హైడ్రా అంశము చర్చకు రావడంతో అక్రమణదారులకు దడ పెడుతుంది. పరిస్థితులను అంచనా వేసుకుని గుబులు చెందుతున్నారు. సూర్యాపేట పట్టణంలోని పలు కాలనీలో ఆక్రమణల కారణంగా నాళాలు దెబ్బ తిన్నాయి అంటున్నారు. నాలాల ఆక్రమణతో చిన్న వర్షం కురిసినప్పుడు వర్షపు నీరు పొంగి పొర్లుతుంది. పలుచోట్ల వర్షపు నీరు నిల్వ ఉంటుంది. దీంతో ఆక్రమణలు జరిగాయి. అనేది సర్వే చేస్తున్న అధికారుల నుండి వ్యక్తం అవుతుందది. ప్రస్తుతము అధికారులు మాత్రం ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అంటున్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో ఉన్న భూములను కాపాడి చెరువుల విస్తీర్ణాన్ని పెంచెందుకే ప్రభుతన్వము హైడ్రాను తీసుకొచ్చిందన్నారు. చెరువు భూములను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఆక్రమణదారులు భయపడాలి తప్ప సామాన్య ప్రజలకు హైడ్రా నుండి ఎలాంటి నష్టము జరగదని వెంకన్న అన్నారు. సద్దుల చెరువు సమీపంలో ఇల్లు కట్టుకున్న ప్రజలందరికీ అండగా ఉంటానని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారము జిల్లా కేంద్రంలో 42, 43 వార్డులలో ఆయన పర్యటించారు. ఎంతో కష్టపడి ఇళ్లను నిర్మించుకున్న పేద వారి ఇళ్లను కూలగొట్టడం ప్రభుత్వానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. ఇళ్లను కూలగొట్టడం ప్రభుత్వానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. ఇళ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ ఇళ్లన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన వేనని, రిజిస్ట్రేషన్ చేయించుకొని మున్సిపల్ నల్ల కలెక్షన్స్ పెట్టుకొని రోడ్ల నిర్మాణం చేయించుకొని, ఒకే వీధిన ఏర్పాటు చేసుకున్న వారందరిని రోడ్డున పడేటము ఎంతమేరకు సమంజసమని జగదీశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కాలనీల ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కాలనీల ప్రజలతో ఆయన మాట్లాడారు. పరిస్థితిని సమీక్షించారు. పలువురు వార్డుల కౌన్సిలర్లు కూడా ఆయనతో పాటు ప్రజలతో మాట్లాడారు. ఎల్లవేళలా అండగా ఉంటామని అధైర్య పడవద్దు అని ప్రజలకు వారు ధైర్యం చెప్పారు. ఏది ఏమైనా సూర్యాపేట పట్టణంలో హైడ్రా చర్చకొనసాగుతుంది. ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేసుకుంటున్నారు. ఏ క్షణాన ఏమిజరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నారు.

# రైతులకు తప్పని తిప్పలు

మొదటి పేజి తరువాయి...

వాస్తవంగా 34 రకాల కారణాలతో అనేకమంది రైతులకు రుణమాఫీ కరువై ఉండి పొందలేకపోయారు. సహకార సంఘాల్లో పంట రుణాలు పొందిన రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం. ప్రభుత్వం ఇటీవల మూడు విడుతలుగా మాఫీ చేసిన నిధుల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారుగా 3.39లక్షల మంది రైతులకు మాత్రమే ప్రయోజనం కలిగింది. కనీసం 60 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికి మిగిలిన 40 శాతం మంది రైతులు 50వేల లోపు పంట రుణాలు పొంది రుణమాఫీ జాబితాలో అర్హులై ఉన్నప్పటికి కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల పేర్లను నమోదు చేయడంతో రుణమాఫీ పథకంలో ప్రయోజనం పొందకుండా పోయిన సంఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయి. ఇదిలా ఉండగా ... రుణం పుట్టక ఒకవైపు, మాఫీ నిధులు రాక మరోవైపు సమస్యల సుడిగుండంలో కర్షకులు కొట్టుమిట్టాడుతున్న కనికరించే అధికారే కరువు అవ్వడంతో తమ గోస ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో వ్యవసాయ రైతాంగం కొట్టుమిట్టాడుతుంది. ఇదిలా ఉండగా .. రెండు రోజుల్లో పంట పాలం ముగుస్తున్నప్పటికి రైతు భరోసాపై ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రకటన లేకపోవడంతో వ్యవసాయ సేద్యానికి కావాల్సిన అప్పులను వడ్డీ వ్యాపారుల వద్ద ఒంటిమీద ఉన్న ఆభరణాలను తాకట్టు పెట్టి తెచ్చుకోవాల్సిన పరిస్థితులు గ్రామాల్లో నెలకొన్నాయి. ఇదిలా ఉండగా ... ప్రభుత్వం ఇటీవల గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినప్పటికి కేవలం రేషన్ కార్డు లేని రైతు కుటుంబాల వివరాలను మాత్రమే వ్యవసాయ శాఖ సేకరిస్తుందే తప్ప ఇతర సాంకేతిక కారణాలతో రుణమాఫీ పొందని సమస్యలను పరిష్కరించేలా స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేయకపోవడంతో కాగితాల మీద అధికారులకు ఇస్తున్న అర్జీలు బుట్టదాఖలు అవుతున్నాయే తప్ప రైతుల సమస్యలు మాత్రం తీరడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడు విడుతలుగా కేవలం 67,049 మంది రైతులకు 538.89కోట్ల రుణమాఫీ నిధులను మాత్రమే విడుదల చేశారు. మిగిలిన రైతులందరూ బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ శాఖ చుట్టూ నెలల తరబడి తిరుగుతున్నా .. వారి సమస్యను పరిష్కరించడానికి అధికారులు స్పష్టమైన అవగాహన కలిగించడమే కాకుండా ఎవరికి చెప్పుకుంటే సమస్య తీరుతుందో వివరించలేకపోతుండడంతో అన్నదాతలు నెత్తి, నోరు బాధుకుంటున్నారు. దీనికి తోడు రూ.2లక్షలకు పైన ఉన్న రుణాలను ఎప్పటిలోపు రుణమాఫీ నిధులను విడుదల చేస్తారో, అందుకు అవసరం అయిన మార్గదర్శకాలు విడుదల చేయక అధికార యంత్రాంగం వాయిదాల పర్వం కొనసాగిస్తుండడంతో కర్షకుల్లో కన్నీళ్ళే మిగులుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాఫీ విధానంలో స్పష్టమైన విధివిధానాలను జారీ చేసి అన్నదాతల కళ్ళల్లో చోటు చేసుకుంటున్న కన్నీళ్ళు ఏ మేరకు తూడుస్తారో వేచిచూడాల్సిందే.

# రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని

మొదటి పేజి తరువాయి...



ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ పెంపుడు జంతువుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని, సూర్యాపేట మున్సిపాలిటీలో ఉన్న పెంపుడు కుక్కల యజమానులు తమ పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. దీనికి గాను సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ జిల్లా పశుసంవర్ధక వైద్యాధికారి రిజిస్ట్రేషన్ కొరకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. రాబిస్ వ్యాధి అనేది చాలా ప్రాణాంతకమైన వ్యాధి దీనికి నివారణ తప్ప చికిత్స లేదని కావున పెంపుడు జంతువులు యజమానులు అందరూ ఈవిషయాన్ని గమనించి తమ పెంపుడు జంతువులకు విధిగా ర్యాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాల్సిందిగా కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో బాగంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా 440 పెంపుడు కుక్కలకు ఉచితంగా రాబిస్ వ్యాధి నిరోదక టీకాలు వేయబడ్డాయని కుక్క కాటుకు గురైనప్పుడు గాయాన్ని పంపు నీటి ద్వారా 15 నిమిషాలు సబ్బుతో గాయాన్ని కలిగినట్లయితే ఈ వైరస్ యొక్క తీవ్రత తగ్గుతుందని, దీనితో పాటుగా 0, 3, 7, 14, 28వ రోజున విధిగా రాబిస్ వవ్యాధి నిరోధక టీకాలు వేయించినట్లయితే ఈ వ్యాధి భారీ నుండి తప్పించుకోవచ్చని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక అధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ జానయ్య, డాక్టర్ వెంకన్న, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సంతోష్, డాక్టర్ నాగేంద్ర, మరియు పశువైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పరిరక్షణలో భాగంగా వాల్టా చట్టంపై అవగాహన చర్యలు చేపట్టాలి

మొదటి పేజి తరువాయి...



ధరణి ఫైళ్ల పరిష్కారం క్వాలిటీతో పూర్తి కావాలని, మీ యొక్క రిమార్కులు, రికమెండేషన్లు క్లియర్‌గా ఉండాలని, ప్రతి దరఖాస్తుకు సంబంధించిన సర్టిఫికేట్‌లతో ఫైల్స్ సర్క్యులేట్ చేయాలని సూచించారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీ విషయంలో పెండింగ్ లేకుండా చూడాలని, ప్రజలకు, విద్యార్థులకు కావాలసిన పత్రాల జారీలో ఎలాంటి అలసత్వం, ఆలస్యం కావద్దని, కింది స్థాయి సిబ్బంది పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి కుమార్, తహసిల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి బాపూలే విద్యార్థుల విజయకేతనం

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలో మాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు మలక్ పేట్, కార్వాన్‌లో నిర్వహించిన హైదరాబాద్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడ పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటి విజయకేతనం ఎగరవేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్‌కి వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 25, 26, 27వ తేదీలో హైదరాబాదులోని స్వామి వివేకానంద స్కూల్లో జరిగిన అండర్ సెవెంటీ విభాగంలో కబడ్డీ, కుక్కలు ప్రథమ స్థానం అండర్ 14 కుక్కు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు అని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను పిఈటీలు ఎం.సతీష్, హేమంత్, ఉపాధ్యాయ బృందం అభినందనాలు తెలియజేశారు.



# ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్ప అభ్యుదయ కవి జాషువ

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 28ః ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్ప అభ్యుదయ కవి గుర్రం జాషువ అని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. శనివారం హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్రం జాషువ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జాషువ రచనలు సామాజిక దురాచాల నిర్మూలనకు, మూఢ నమ్మకాలను పారద్రోలి జ్ఞాన సమాజ నిర్మాణానికి, ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి



ఎంతగానో దోహదం చేశాయని సమాజంలో అందరూ సమానమే అన్న భావనను కలిగించాయని, మహిళల పట్ల వివక్షత లేకుండా వారిని అన్ని విధాల చైతన్యం చేసేందుకు సమ సమాజ నిర్మాణంలో వారికి స్వేచ్ఛను కలిపించి భాగస్వాములను చేసేందుకు ఉపయోగపడ్డాయన్నారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, ముడుసు ప్రకాష్, పీఆర్‌టీయు టీఎస్, యూటీఎఫ్, తపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు మందా సైదులురావుగౌతమ్, మంచికంటి మధు, చెన్ను వెంకట్‌రెడ్డి, సీహెచ్ రవీందర్, కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి, గుర్రం ప్రభాకర్‌రెడ్డి, గాయకవాడ అక్కయ్యబాబు, పెనుగొండ సుబ్బారావు, షేక్ షర్ఫుద్దీన్, విజయపాల్‌రెడ్డి, కరుముల శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోతుల లక్ష్మి, సముద్రాల మమత పాల్గొన్నారు.



## నిరంజన్‌గౌడ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ తండ్రి సత్తయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు దండుమల్కాపురం గ్రామంలో పర్యటించి నిరంజన్‌గౌడ్‌ను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నం బాలరాజు, ఎలువర్తి యాదగిరి, మస్తాన్ యాదవ్, దౌడి బాలరాజు, సాయికిరణ్, ఆకాష్‌రెడ్డి, కృష్ణ తదితరులున్నారు.

## పీచు పదార్థాలను తీసుకోవడంతోనే గుండె పదిలం

చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త ప్రపంచ గుండె దినోత్సవ వేడుకల సందర్భంగా తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాక అధికారి డా॥యశోద, పిఓఎన్‌సిడి డా॥సుమన్ కల్యాణ్, డా॥సంపత్‌లు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల, ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. ప్రతి రోజు శారీరక వ్యాయమాలు చేయాలని, పండ్లు, శాఖాహారం తీసుకోవాలని, పీచు గల ఆహారంను అధికంగా తీసుకోవడంతో గుండె పదిలంగా ఉంటుందన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండటంతోనే గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఇస్తారి, శశికళ, రూస్సీ, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు నెలజీతం కోసం కాకుండా పేద పిల్లల అభివృద్ధి కోసం పనిచేయాలి



చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త ప్రభుత్వ ఉపాధ్యాయులు నెల జీతం కోసం కాకుండా పేద పిల్లల అభివృద్ధి కోసం పని చేయాలని జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన డా॥బండారు సుజాతా శేఖర్ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన తెలంగా ణలో ఊరి బడులు బాగుపడాలని, కార్పో రేట్ విద్యను తలదన్నేలా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరేళ్ల విఠలాచార్య, ఎస్‌పిఆర్‌టి మాజీ డైరెక్టర్ ఆనంద కిషోర్, ఎంఇఓ గురువారావు, యూనియన్ నాయకులు వెంకటయ్య, మోటె సత్తయ్య, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాలకుర్ల సత్తమ్మ, కోమటిరెడ్డి మాధవరెడ్డి, శెట్టి శ్రీను, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, భాస్కర్, మహేందర్‌రెడ్డి, జయరాజు, గీతాంజలి, నాగమణి, శ్రావణ్‌కుమార్, అరుణ, అరుణ కుమారి, జనార్ధన్‌రెడ్డి, నవమి ఉన్నారు.

## నారాయణపురంలో పోషణ అభియాన్ వేడుకలు



సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ నర్సింహారావు, మెడికల్ ఆఫీసర్ రవిణలు అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక అభియాన్‌లో భాగంగా శనివారం నారాయణపురంలో నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. వేడుకల్లో సిడిపిఓ వెంకటరమణ, సమీరా, సూపర్‌వైజర్ శ్రీదేవి, టి.నిర్మల, ఎఎన్ఎం మేరీ, అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.

## అధికారుల కనుసన్ననలో సీజ్ చేసిన ఇసుక మాయం

తిరుమలగిరి 28 ప్రభాతవార్త తిరుమలగిరి మున్సిపాలిటీ అనంతారం గ్రామ శివారులో సి 5 కాంట్రాక్టర్లు శాంపిల్ కోసం ఇసుకను తెచ్చి డంపింగ్ చేసిన ఇసుక అధికారుల కనుసన్నల్లో మాయమైందని మున్సిపాలిటీ కౌన్సిలర్ మొగుళ్ల జితేందర్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం 2022 సంవత్సరంలో అప్పటి తిరుమలగిరి తహసీల్దార్ సంతోష్‌కిరణ్‌కు గ్రామ ప్రజలు అక్రమ రవాణా జరుగుతుందని ఫిర్యాదు చేయడంతో సి 5 కంపెనీ చేసిన ఇసుక డంపులను సీజ్ చేశారని తెలిపారు. సీజ్ చేసిన కాగితాలు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉన్నప్పటికి ఇన్‌చార్జిగా ఉన్న తహసీల్దార్ కనుసైగల్లో వందల ట్రిప్పుల లారీలు అక్రమంగా రవాణా అవుతుందని ప్రభుత్వ ఖజానాకు రెండు కోట్ల విలువ గల ఇసుక తరలించారని ఆరోపించారు. ఈ విషయం జిల్లా మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. దీంతో శనివారం జిల్లా మైనింగ్ అధికారులు అనంతారం గ్రామంలోని డంపింగ్ యార్డును పరిశీలించి ఇసుక తరలించిన ప్రదేశాన్ని బట్టి నిల్వ కొలతలు, శాంపిల్స్ సేకరించారు. అనంతరం మరో ప్రాంతం వద్ద డంపింగ్ చేసిన తిరుమలగిరి-సూర్యాపేట రోడ్డులోని జె భారత్ ఎంటెటి వెంచర్‌లో మైనింగ్ అధికారులు నిల్వ ఉన్న ఇసుకను పరిశీలించారు. ఈ మేరకు వెంచర్ల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకొని ఇసుకకు సంబంధించిన పర్మిషన్ పత్రాలు చూపించాలని అడగగా చూపించకపోవడంతో వారికి వారం రోజుల గడువు విధించి నిల్వ ఉన్న 40 లారీల ఇసుకను సీజ్ చేసి పంచనామా చేసి రెవెన్యూ శాఖకు అప్పగించారు. దీనిపై ప్రభుత్వ పరంగా తగు చర్యలు తీసుకోవాలని అట్టి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు



## మండల విద్యాధికారికి సన్మానం

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 28ః అనుముల మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన గుండా కృష్ణమూర్తిని శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుముల మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కిరాణ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పాంపాటి శ్రీనివాస్, అధ్యక్షులు చిట్టిపోలు శ్రీనివాస్, కార్యదర్శి మంచుకొండ వెంకటేశ్వర్లు, కొండూరు వెంకటేశ్వర్లు, మారం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయు టీఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 28ః నల్లగొండ పీఆర్‌టీయు టీఎస్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనుముల మండలం నుంచి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులుగా ఎమ్.ఉమారెడ్డి, పాంపాటి అరవింద్‌కుమార్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా శైలజ, జిల్లా ఉపాధ్యక్షులుగా సీహెచ్ వెంకట్‌రెడ్డి, ఎమ్.లోక్యానాథ్, జిల్లా మహిళా కార్యదర్శిగా కె.విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శిగా విజయపాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు. అనుముల మండల పీఆర్‌టీయు శాఖ తరుపున అధ్యక్షులు మంచికంటి మధు, కార్యదర్శి చెన్ను వెంకట్‌రెడ్డిలు జిల్లా కార్యవర్గాన్ని అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు చేయూత అభినందనీయంః ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 28ః ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చేయూతనందించడం అభినందనీయమని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎస్ఎల్‌బీసీలో గల అనుముల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ సారథ్యంలో విద్యాధన్ పౌండేషన్, అచోరన్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన మూడు లక్షల విలువైన గ్రందాలయం, ఫర్నిచర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం అనిల్ చేయూతనందించడం అభినందనీయమని విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి చేరాలని ఆకాక్షించారు. అదే విధంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్, సభ్యులు ఈదరి లక్ష్మిప్రసన్న, హరిత, రమేష్, శివ, పాఠశాల ప్రిన్సిపాల్ రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, మన్నెం శ్రీనయాదవ్, రమేష్, సైదులు, జగదీష్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, అనిల్, సంపత్, జూలకంటి జానారెడ్డి, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు స్కూల్ దశ నుండి పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలి

నాగారం 28 ప్రభాతవార్త విద్యార్థులు స్కూల్ దశ నుండే పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎర్త్ క్లబ్ చైర్మన్ జ్ఞానేశ్వర చారి అన్నారు. శనివారం నాగారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మొక్కలు పెంచే విధానం మొక్కల రక్షణ ఔషధ మొక్కల ఉపయోగాలతో పాటు ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ క్లబ్ వైస్ చైర్మన్ మరియు మెంటర్ నవీన్, యంగ్ ఎర్త్ లీడర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి లక్ష్మీనరసింహుని దర్శించుకున్న శ్రీభాష్యకార సిద్ధాంత



మఠంపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంను శ్రీ విభూషిత శ్రీభాష్యకార సిద్ధాంత పీఠాదిపతులు భీమవరం (షోడశ శ్రీమహాలక్ష్మి మహాయుగసంకల్పికులు పరమహంస పరిప్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థాన అర ్చకులు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్లపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర ్వహణ అధికారి సిరికొండ నవీన్‌లు వారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి విశిష్ ్టత, దేవాలయం రక్షణ గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మానవుడు తన ధర్మంను నిర్వహిస్తు భక్తిని అలవర్చుకొని సమాజానికి సేవ చేస్తూ సనాతన ధర్మంను తన వంతు కృషి చేసి కాపాడాలని భక్తులకు ప్రవచనం చేశారు. అనంతరం అర్చకులు, ఆలయ పాలకవర్గం వారు స్వామిజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పాల్గొన్నారు.

# రాజీ పడటమే రాజమార్గము

## -కుటుంబ శ్రేయస్సు, ఆర్థిక పరిస్థితి, స్నేహపూర్వక వాతావరణంలో ప్రతి ఒక్కరూ జీవించాలి

## -జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో నిర్వహించారు. పట్టణంలోని కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు ప్రారంభించి మాట్లాడుతూ.. న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రజలను ఉచిత న్యాయం, న్యాయవిజ్ఞానం అందజేయటమే కాకుండా లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణంలో ఉండటమే కాకుండా, సివిల్ కేసులను కూడా పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందని, రాజీయే రాజ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి.మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాధ్, ఉపాధ్యాక్షులు కె.జయ, లోక్ అదాలత్ సభ్యులు రేణుక, రజిని, నాగేంద్రమ్మ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తు హైడ్రా ప్రజలందరూ సహకరించాలి

## -అన్ని వార్డుల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించి అభివృద్ధి సాధిస్తాం

## -ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో కట్టడాలు తొలగిస్తాం

## -భువనగిరి ఎమ్మెల్యే కుంభం



భువనగిరి రూరల్ ప్రభాతవార్త:

పట్టణ పరిధిలో పలు వార్డుల్లో శనివారం పర్యటించిన శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి బఫర్ జోన్‌లో భాగంగా తాతానగర్ సమీపంలోని చెరువు దగ్గర గోడను తొలగించి ప్రజల అవసరాల నిమిత్తం వాటర్ ట్యాంక్, వైకుంతధామం ఏర్పాటుకు వెంటనే ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. చెరువుని సందర్శించి ఎఫ్‌టీఎల్ నిబంధనలకు విరుద్ధంగా ఇంక్రిడిబుల్ ఇండియా ఆధ్వర్యంలో చెరువులు ఆక్రమించి రోడ్లు వేసిన విధానాన్ని వ్యతిరేకిస్తూ రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని హకుం జారీ చేశారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి సమస్యల పరిష్కారం కొరకు సీసీరోడ్లు, డ్రైనేజీలకు 60 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. హైడ్రా భావితరాల భవిష్యత్తు నిర్మాణం కొరకు ప్రజలంతా సహకరించాలని, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని, ప్రజలందరూ అధైర్య పడకుండా అధికారులకు సహకరించి అభివృద్ధి సాధనకు కృషి చేయాలని, సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. వార్డుల్లో ఇన్చార్జిలు సమస్యలు తెలుసుకొని వెంటనే అధికారుల దృష్టికి తేవాలని, పరిష్కరించాలని అన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమీషనర్, అధికారులు, వార్డు కౌన్సిలర్లు, మాజీ వార్డు కౌన్సిలర్‌లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## -కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని

## కలెక్టర్ ముందు ధర్నా, వినతి



భువనగిరి రూరల్ ప్రభాతవార్త:

నాన్ పర్మినెంట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేసి, వారిని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగంలో 25 నుండి 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు నేటికి ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులర్ చేయలేదని, దీనికి గ్రామ పంచాయతీ కార్మికులు నిదర్శనమని, వెంటనే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గ్రామ పంచాయతీ, మోడల్ స్కూల్ వంట సిబ్బంది, అవుట్ సోర్సింగ్ ఏఎన్ఎంలకు 5 నెలల నుండి 11 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఈ రంగంలో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల కార్మికులు, గ్రామ పంచాయతీ, మోడల్ స్కూల్, మిషన్ భగీరథ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఎన్ఎం రంగాల నుండి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, గడ్డం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

చండూరు,28సెప్టెంబర్,ప్రభాతవార్త:



స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణలో భాగంగా స్థానిక చండూరు మున్సిపాలిటీలోని సన్‌సైన్ హైస్కూల్‌నందు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోభాగంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ప్రథమ బహుమతి స్నిఖిత,ద్వితీయ బహుమతి పార్థు నందిని సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న విద్యార్థులకు స్వచ్ఛత,పరిశుభ్రత, పచ్చదనం గురించి వివరించారు. మన పరిసరాలు స్వచ్ఛంగా ఉండటం ద్వారా మనం కూడా స్వచ్ఛంగా ఉండి మన పెరుగుదలకు , ఉన్నత స్థాయికి వెళ్లడానికి దోహదన పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్‌గా మారుస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం విద్యార్థులు అంతాకలిసి భారతదేశాకారంలో ,స్వచ్ఛత హీ సేవా (ఎస్ హెచ్ ఎస్ ) అక్షరమాల ఆకారంలో ఆసీనులైనారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ,ప్రిన్సిపాల్ రవికాంత్, మున్సిపాలిటీ అధికారులు అరవింద్, యాదయ్య, విజయలక్ష్మి,లతీఫ్ పాషా ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:

భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు పోగల యాదగిరి ఆధ్వర్యంలో శనివారం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, మండల అధ్యక్ష, కార్యదర్శులతో పట్టణంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ముఖ్యంగా పాల ఉత్పత్తిదారుల మార్కెటింగ్, రైతు సమస్యలు చర్చించడం అయింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకట రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని రైతులందరికీ చేయాలని, పండించిన అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని రైతు కూలీలకు రూ.12వేలు, రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సహాయం కిద పదిహేను వేలు వెంటనే అందించాలని, పాల ఉత్పత్తిదారులకు సకాలంలో బిల్లును చెల్లించాలని, ప్రస్తుత పాల ధరకు రూ.5 పెంచాలని డిమాండ్ చేస్తూ, అసైన్డ్భూముల లబ్ధిదారులకు యాజమాన్య హక్కులు కల్పించాలని, పార్టీలతో సంబంధం లేకుండా రైతులందరూ ఒకటే అని సంఘటితమై సమస్యలు పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఐలేష్ కుమార్, సభ్యత్వ జిల్లా ప్రముఖులు సాధినేని రవీందర్, ఒంగేటి అంజిరెడ్డి, పాపిరెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రేషనలైజేషన్ జీవో 25 నిబంధనలను మార్చాలి

## -కలెక్టరేట్ ముందు నిరసన, వినతి

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి యుఎస్‌పీసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా యుఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభవేరు మహేష్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ముక్కెర్ల యాదయ్య, మైలారం సత్తయ్య, ఎం.వెంకట్‌రెడ్డి, బోయ రాములు మాట్లాడుతూ.. తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలవైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జీవో 25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్‌లను ఆదేశించడాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పీసీ) తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ద్వారానైన బదిలీ అయిన ఎస్‌జిటి ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిఈవోకి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పీసీ నాయకులు మెతుకు సైదులు, ఎన్.లక్ష్మీ నర్సింహారెడ్డి, కే.శ్రీనివాస్, ఎస్. భాస్కర్, కృష్ణమూర్తి, జివి రమణారావు, లింగయ్య, జి.బాలయ్య, జె.కరుణాకర్, పి.గోపాల్ కృష్ణ, ఎస్.పరమేశం, బి.నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బూరుగుపల్లిలో అన్నప్రాసన కార్యక్రమం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో పోషణ్ మహాలో భాగంగా శనివారం అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం వివిఎన్‌హెచ్‌డీ గర్భిణీ బాలింతలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాధవి, అంగన్వాడీ టీచర్ మహేశ్వరి, స్కూల్ టీచర్ సంతోష్ కుమారి, ఆశా కవిత, గర్భిణీ, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బేగంపేటలో మహిళా బృందం వార్షికోత్సవ వేడుకలు

**రాజాపేట ప్రభాతవార్త:**



వారంలో ప్రతి శుక్ర శని వారాల్లో, రాజాపేట మండలం బేగంపేట మహిళా భక్త బృందం, విష్ణు సహస్రనామాలు, లలితా సహస్రనామాలు, హరే కృష్ణ హరే రామ ఏకాగం, భజన చేస్తూ, చదువుతూ 50 వారాలు అయిన సందర్భంగా శనివారం ప్రథమ వార్షికోత్సవం బేగంపేట భక్త బృందం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. మహిళా భక్త బృందాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు భక్త బృందాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు బోగ హరినాథ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలతో గ్రామం అభివృద్ధితోపాటు ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉంటారని హరినాథ్ అన్నారు. మహిళా బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## అశ్రు నయనాలతో కృష్ణారెడ్డికి అంత్యక్రియలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి తండ్రి గొల్లపల్లి కృష్ణారెడ్డి అంత్యక్రియలు శనివారం జాల గ్రామంలో జరిగాయి. నాయకులు ప్రతినిధులు గ్రామస్తులు బంధువులు ఆప్తులు, స్నేహితులు, ప్రతినిధులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామ్ రెడ్డిని పరామర్శించారు.

## లాడ్జీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఐ రమేష్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణంలో గల వివిధ లాడ్జిలను యాదగిరిగుట్ట టౌన్ సిఐ రమేష్, ఎస్సై అనిల్ కుమార్‌లు శనివారం యాదగిరిగుట్టలో తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు సమయంలో రికార్డులు పరిశీలించి, బస చేసిన వారి వివరాలు తనిఖీ చేశారు.

## వయోవృద్ధులకు టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట సెక్టార్ పరిధిలో నమిల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం సెకండ్ సెంటర్‌లో పోషణ మాసం సందర్భంగా శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణకుమారి ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా వయోవృద్ధుల టోల్ ఫ్రీ నెంబర్ 14567 గురించి వివరించారు. వయోవృద్ధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తల్లులకు వివరించారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు లభించే పోషకాహారం ఇంట్లోనే, పెరట్లో పెంచేటువంటి తోటలో దొరికేటువంటి కూరగాయలు, ఆకుకూరలతో వండి తిన్నట్లయితే పోషకాహారం అధికంగా వస్తుందని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడీ ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులు తొలగించాలని వినతి

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



శాంతి యూత్ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ నుండి కాలనీవాసులు, 4 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సీస కృష్ణ వారి ఆధ్వర్యంలో, మాజీ వార్డు మెంబర్ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆకుల పద్మ, గాంధీనగర్ శాంతి యూత్ సభ్యులు అందరూ కలిసి ఎక్సైజ్ సీఐ అధికారిని దీపికకి గాంధీనగర్ నుండి నల్ల పోచమ్మ వాడ వరకు బెల్ట్ షాపులు తొలగించాలని కోరారు. ఎక్సైజ్ అధికారి సీఐ దీపీక తక్షణమే వారిపై చర్యలు తీసుకొని హామీ ఇచ్చారు.

## రేబిస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించిన డాక్టర్ చంద్రారెడ్డి

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రం లోని బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రపంచ రేబిస్ దినోత్సవం పురస్కరించుకొని శనివారం రెబిస్ వ్యాధిపై పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిచందా రమేష్, చంద్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి


**తుర్కపల్లి ప్రభాతవార్త:**

భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు హరినాయక్, తిరుపతి నాయక్, శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ శీను నాయక్, సుధాకర్ నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ వార్త**

## బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ

**గరిడేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం రమేష్ అన్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో శనివారం ముత్తినేని శ్రీనుకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందచేశారు. పేద కుటుంబానికి చెంది వికలాంగుడైన ముత్తినేని శ్రీను ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందాడని, దీనికి సంబంధించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 58వేల 250 రూపాయల చెక్కు మంజూరయ్యిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నేలపట్ల వెంకటేశ్వర్లు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బత్తిని రాంబాబు, చామకూరి గురుస్వామి, మంగ ప్రభాకర్, హుస్సేన్ వెంకన్న, నాగేశ్వరరావు, రమేష్, చిటికెల కిరణ్, మనోజ్, నందిపాటి నరేష్, చిలక మనోజ్, ఇరుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

**గరిడేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

తెలుగు విశ్వవిద్యాలయానికి ఆంధ్ర రాష్ట్ర అవతరణకోసం అమరుడైన పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని గరిడేపల్లి గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్‌కుమార్ కోరారు. గరిడేపల్లి లో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతు రాష్ట్ర సాధనకోసం ఆమరణ నిరహారదీక్ష చేసి ఆత్మబలిదానం చేసుకున్న వైశ్యజాతి ముద్దుబిడ్డ పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం సమంజసం కాదన్నారు. శ్రీరాములు లాంటి మహోన్నత వ్యక్తి త్యాగాన్ని భావితరాలకు తెలిసేవిధంగా తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. పేరు తొలగించే విషయంలో పునరాలోచించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో హుజుర్‌నగర్ సుధా బ్యాంక్ మేనేజర్ ఇలింద్ర సురేష్, శ్రీరంగం ప్రసాద్, వనితాక్లబ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ధనలక్ష్మి, పొలిశెట్టి పెద్ద వీరప్రసాద్, గుంటూరు రాము,ముచ్చర్ల గోపాలకృష్ణ, ఒరుగంటి వీరస్వామి, తాటికొండ లక్ష్మణ్, శ్రీరంగం రత్నాకర్, పబ్బతి సురేష్, ఈగ వెంకటేశ్వర్లు, బూరుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లయిన్స్‌క్లబ్ సేవలు ఆదర్శనీయం

**గరిడేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

అందరికి ఆదర్శంగా నిలిచేవిధంగా సమాజసేవలో లయిన్స్‌క్లబ్ ముందుంటుందని లయిన్స్‌క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షులు జిలకర రామస్వామి అన్నారు. మండలంలోని సర్వారం పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఉచిత నోట్‌పుస్తకాలు, పెన్నులు, ఇతర సామాగ్రిని అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు లయిన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయిన్స్‌క్లబ్ కార్యదర్శి సైదిరెడ్డి, మాజి సర్పంచు కర్నాటి నాగిరెడ్డి, హెడ్మాస్టర్ మేకల రాజారావు, ఉపాధ్యాయులు మాధవరపు గోవిందు, అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ సిద్దెం త్రివేణి, ఆవుల మమేష్, వెంకన్న రమేష్, అంగన్‌వాడీ టీచర్ వంశీప్రియా, గ్రామస్తులు వెంకన్న, లలిత,రమణ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికి ఫించన్లు ఇవ్వాలి

నడిగూడెం,సెప్టెంబర్28,ప్రభాతవార్త :

అర్హులందరికి కొత్తగా ఫించన్‌లు ఇవ్వాలని మండల సీపీయం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో శనివారం సీపీయం గ్రామ మహాసభలు జరిగాయి. సీనియర్ నాయకులు సంజీవరావు జెండా ఆవిష్కరించారు. తిరుపయ్య అధ్యక్షతన




జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ... అర్హులైన వృద్ధాప్య, దివ్యాంగులు వితంతువులకు కొత్తగా పెన్షన్‌లు ఇవ్వాలన్నారు. రూ.4వేలకు పెంచి నేటికి అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక నిర్ణయాలను తీసుకుంటుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా సీపీయం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సీపీయం జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. హక్కుల సాధనకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరట్ల శ్రీనివాస్, పిచ్చయ్య, శ్రీకాంత్, వీరయ్య, వెంకన్న, నాగరాజు, వెంకటేష్, గోవర్ధన్, గోపి, తదితరులు పాల్గొన్నారు. నూతన గ్రామశాఖ కార్యదర్శిగా సంపత్ పిచ్చయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పేకాట రాయుళ్ళు అరెస్టు

నడిగూడెం,సెప్టెంబర్28,ప్రభాతవార్త :

మండలంలోని పాత చాకిరాల గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. పేకాట ఆడుతుండగా ... సమాచారం తెలుసుకుని దాడి చేసి పేకముక్కలతో పాటు రూ.2050 స్వాధీన పరుచుకుని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కేసులో నిందితులు అయిన ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

## సీపీఐ నాయకుడి మృతికి సంతాపం

నడిగూడెం,సెప్టెంబర్28,ప్రభాతవార్త :

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన సీపీయం సీనియర్ నాయకుడు, గీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కాసాని హనుమయ్య



శనివారం మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందినట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మృతుడి పార్థివదేహంపై పార్టీ జెండాను కప్పి సీపీయం నాయకులు నివాళులు అర్పించారు. సంతాపం ప్రకటించారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేశారని అన్నారు. హనుమయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు వీరాంజనేయులు, మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, రాములు, మధు, శేషయ్య, వీరబాబు, సైదయ్య, ఉపేందర్, రామానుజం, భార్గవ్, తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## అమలుకు నోచని రైతు భరోసా

నడిగూడెం,సెప్టెంబర్28,ప్రభాతవార్త :

వానాకాలం సీజన్ ముగిసినప్పటికి రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టత ప్రకటించలేదని, రైతు భరోసాకు నిధులు కూడా ఇవ్వలేదని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకోవడంలో విఫలమైందని అన్నారు. రైతులు కొద్ది రోజులుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. వానాకాలం సీజన్ ముగిసినప్పటికి పెట్టుబడిసహాయం అందకపోవడంతో రైతులు సొంతంగా పెట్టుబడి పెట్టి, వరి సాగు చేశారని అన్నారు. నేటికి ప్రభుత్వం విధి విధానాలను ఖరారు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీజన్‌కు రూ.7,500లు ఇస్తామని ప్రకటించి మొండి చెయ్యి చూపిందన్నారు. రెండు విడతల్లో ఎకరానికి రూ.15వేలు అందజేస్తామని ప్రకటించి నేటికి విడుదల చేయలేదని అన్నారు. రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి నేటికి పూర్తి స్థాయి భరోసా ఇవ్వకపోవడం రైతులను ఆందోళనకు గురిచేసిందని అన్నారు. రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు.

## నీటి విడుదలతో తొలగిన ఇబ్బందులు

నడిగూడెం,సెప్టెంబర్28,ప్రభాతవార్త :

మండలంలోని కాగితరామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడగా ... ఎట్టకేలకు అధికారులు గండ్ల మరమ్మత్తులు జరిపించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో రాత్రి వేళల్లో సైతం మరమ్మత్తు పనులు చేపట్టారు. దీంతో తొందరగా పనులు పూర్తి కావడంతో మండల పరిధిలోని సాగర్ ఎడమ కాలువకు నీటిని పునఃరుద్ధరించారు. 20 రోజుల పాటు వరిపైర్లు ఎండిపోతున్నాయని, రైతులు ఆందోళన చెందారు. చేతికి వచ్చే పంట ఎండిపోతుండడంతో పెట్టిన పెట్టుబడి ఎందుకు పనికి రాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూసి నిధులు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికపై గండ్ల మరమ్మత్తుల పనులు పూర్తి గావించేందుకు సహకరించారు. రెండు సార్లు గండ్లు పడ్డ ప్రదేశాన్ని పరిశీలించి యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తి గావించాలని అధికారులను ఆదేశించారు. ఎట్టకేలకు సాగర్ నీరు పునఃరుద్ధరించడంతో రైతుల ఇబ్బందులు తొలగాయి.

## వృద్ధులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు

కోదాడ ప్రభాతవార్త:

వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉంటుందని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు తెలిపారు. శనివారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్యతో కలిసి పాల్గొని ఆయన మాట్లాడారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలపైనే ఉంటుందన్నారు. వృద్ధులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, వారి బాగోగులు విస్మరిస్తే గిఫ్ట్ రూపంలో పిల్లలకు ఇచ్చిన ఆస్తిని ఆర్డీవోకి దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లో తిరిగి తల్లిదండ్రులు పొందవచ్చు అన్నారు. సీనియర్ సిటిజన్ చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం వయోవృద్ధుల సంరక్షణ చట్టానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అక్టోబర్ 1న జిల్లా కేంద్రంలో జరిగే వయోవృద్ధుల దినోత్సవానికి హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ నెలలో పుట్టినరోజు జరుపుకునే విశ్రాంత ఉద్యోగులను శాలువా, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సుదర్శన్ రెడ్డి, బొల్లు రాంబాబు, కాంపాటి నరసయ్య, రఘువర ప్రసాద్, అమృత రెడ్డి, జగన్మోహన్ రావు, పోటు రంగారావు, శోభ, భిక్షం తదితరులు పాల్గొన్నారు.






## నైపుణ్యాలతోనే ఉన్నత స్థానాలు

కోదాడ ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతోపాటు తమకు ఆసక్తి ఉన్న రంగాలలో నైపుణ్యాన్ని పెంచుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎంఈఓ సలీం షరీఫ్ పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు తొమ్మిదవ



తరగతి చదువుతున్న ఎస్‌డీ సాదిక్ ప్రపంచ పర్యాటక దినోత్సవంను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన చిత్రలేఖణం పోటీల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా షీల్డ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో తమ పాఠశాల విద్యార్థి ప్రథమ స్థానంలో నిలవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు తమకున్న నైపుణ్యాలతో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విద్యార్థి సాధిక్‌తో పాటు ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రోత్సహించిన జిల్లా సైన్స్ అధికారి దేవరాజును అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల రేషనలైజేషన్ ఉత్తర్వులు సవరించాలి

కోదాడ ప్రభాతవార్త:

ఇప్పటికే పలు సమస్యలతో విలలాడుతున్న ప్రభుత్వ పాఠశాలలకు జీవో నెంబర్ 25 ఆశనిపాతలా దాపురించిందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు అన్నారు. జీవో నెంబర్ 25ను సవరణ చేయాలని డిమాండ్‌తో శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐదు తరగతుల బోధనకు సరిపడా ఉపాధ్యాయులను నియమించడం పోయి, ఉన్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు బదిలీ చేయడం సమంజసం కాదన్నారు. జీవోలో పేర్కొన్న ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని, ప్రాథమిక పాఠశాలలో బహుళ తరగతి బోధించిన వలసిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని జీవోను వెంటనే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల రామాంజనేయులు, బిక్షం, సైదిరెడ్డి, అరుణ్ కుమార్, అరవింద్, గురువారెడ్డి, కరుణాకర్, జానయ్య తదితరులు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పనిచేయాలి

మునగాల ప్రభాతవార్త:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ నాయకులు సోమపొంగు నరసయ్య మార హృదయముల అధ్యక్షతన గ్రామసభ మహాసభ నిర్వహించిండం జరిగింది. సభ ప్రారంభానికి ముందుగా సీపీఎం గ్రామ శాఖ సీనియర్ నాయకులు ఉయ్యాల లింగయ్య ఎర్రజెండాను ఎగరవేశారు. అనంతరం సీపీఎం గ్రామ కమిటీ కార్యదర్శిగా జూలకంటి కొండారెడ్డిని, శాఖ కార్యదర్శిలుగా మార వెంకటరెడ్డి, మొగిలిచర్ల సీతారాములు, బొంత స్వరూప, నందిపాటి శేఖర్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ జీవో 25 నిబంధనలు మార్చాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



రేషనలైజేషన్ 25 నిబంధనలు మార్చాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చెర్ల యాదయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో పలు పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన విమాలతీని సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఇటికాల మల్లేశం, మండల అధ్యక్షుడు పి.బిక్షమయ్య, మండల ప్రధాన కార్యదర్శి పరమేశం, మహేష్, లక్ష్మీ, వెంకటయ్య, ఎల్ల స్వామి, గిరీష్ కుమార్, కిత, నిర్మల, తారకమ్మ, వేణు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎంఈఓను సన్మానించిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సభ్యులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన మాలతీని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ రవీందర్ నాయక్, అనురాధ, అశోక్, సుజీవన్ రావు, బండి మధుకర్, శ్రీనివాసులు, నరసింహ, తారకమ్మ, రాజగోపాల్, నరసయ్య, ఉప్పల, బాలకృష్ణ, శ్రీను, నవత్, చందర్, వీరస్వామి పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డుపై వచ్చిన వార్తలు అవాస్తవం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట పట్టణంలోని మెట్లదారివద్ద తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి లడ్డుపై ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై వస్తున్న ఆరోపణలు నిజం కావాలనే సీఎం చంద్రబాబు నాయుడు కుట్రపూరితంగా రాజకీయముగా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మాజీ సీఎగా ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి తిరుమలలో భక్తులకు అనేక వసతులు కల్పించారని టీడీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, భూమన కర్నాకర్ రెడ్డిని పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. అందుచేత యాదగిరిగుట్ట ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానంపై వచ్చిన అపోహలు తొలగిపోవాలని యాదగిరిగుట్ట నారసింహుని ఆలయంలో పూజలు చేసామని తెలిపారు.

## డిండిలో పోషణామసోత్సవాలు

డిండి, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త



డిండి మండల పరిధిలోని తవకలాపూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసంలో గర్భవతులకు శ్రీమంతాలు, వెల్ బేబీ అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీడీపీఓ ఖాతీజా బేగం మాట్లాడుతూ గర్భిణీలు మంచి పోషకాహారం తీసుకోవాలని, తల్లులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందజేయాలని, ఇలా ఆరోగ్యవంతంగా ఉన్నట్లయితే పోషణ లోపం నుండి బిడ్డను కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ రమణ, పల్లె దవఖాన డాక్టర్ స్నేహ, ఏఎన్ఎం రేణమ్మ, అంగన్వాడీ టీచర్లు రమా, వెంకట్, విమల, సైదమ్మ, గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

### వివరాలు సేకరిస్తున్న డిండి పోలీసులు

డిండి, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త

మండలంలోని చెరుకుపల్లి గ్రామశివారులో ఓ గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్,ఎస్ఐ రాజు వెల్లడించారు. ఇందుకు సంబంధించి డిండి పోలీసులు,స్థానికులు అందించిన వివరాల ప్రకారం చెరుకుపల్లి గ్రామశివారులో ఓ గుర్తు తెలియని శవం ఉందని సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు.అయితే మృతదేహాన్ని పరిశీలించి చూడగా అతను దాదాపు 35-38 సంవత్సరాల వయస్సు ఉంటాడని,అతని చేతులు,కాళ్లను తాళ్లతో కట్టి, కండ్లను తెలుపురంగు చున్నీతో మూయబడి ఉందని,తలపై బండారాయితో కొట్టిన ఆనవాళ్లు కనిస్తున్నాయన్నారు. మృతుని ఒంటిపై బలమైన రక్తపు గాయాలు ఉండి బ్లూ రంగు బనియన్,నెక్కరు వేసుకుని ఉన్నాడన్నారు. కాగా మృతుని ఇక్కడే బండరాళ్లతో కొట్టి చంపారా లేకా ఎక్కడైనా చంపి ఇక్కడ పడవేశారన్నది తెలియాల్సి వుంది. ఈమేరకు పెద్దతండా పంచాయతీకి చెందిన రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవ పంచనామా చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఎస్ఐ రాజులు తెలిపారు.

## చౌటుప్పల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

### -9 మందికి తీవ్ర గాయాలు..

చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం స్టేజి సమీపంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై శనివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇద్దరు ప్రయాణికులు తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందగా, మరో 9 మంది తీవ్రంగా, ఆరుగురు స్వల్ప గాయాలకు గురయ్యారు. ప్రమాద సంఘటన వివరాలు చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నుంచి హైద్రాబాద్‌కు ప్రయాణికులతో శ్రీకృష్ణ ట్రావెల్స్‌కు చెందిన బస్సు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం సమీపంలో రోడ్డు పక్కన ఆపారు. అదే సమయంలో హైద్రాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ అతి వేగంగా వచ్చి నిల్చున్న బస్సును వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో 23 మంది ప్రయాణికులు ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతి చెందిన వారిలో ఖమ్మం జిల్లా కారపల్లి మండలం, మడంపలిల గ్రామానికి చెందిన యజ్ఞ రవీందర్‌తేజ(24), ఖమ్మం జిల్లా వెంసూర్ మండలం, వెంకటాపురంకు చెందిన పాల సతీశ్‌కుమార్‌రెడ్డి(46)లు తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే ప్రమాదంలో బల్ల రవి, దుగ్గి నాగిరెడ్డి, తుమ్మనపల్లి ఈరయ్య, గొరాజు శ్రీనివాసు, మామిళ్ల వెంకట రమేష్, జబ్బూరు సాయికృష్ణ, బీంరెడ్డి సునిత, కర్రి కిరణ్, గుద్దులు తీవ్ర గాయాలకు గురి కాగా చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. మరో ఆరుగురు వ్యక్తులు స్వల్ప గాయాలకు గురి కాడా ప్రాథమిక చికిత్సలు అందించి వారి ఇండ్లకు పంపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## చౌటుప్పల్‌లో సిపిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లో సిపిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి సాగు చేసే రైతులను ఆదుకోవాలని సంగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం దామోదర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జమ, ఖర్చులపై సమీక్షించి ఏకగ్రీవంగా తీర్మాణించారు. సంఘం సొంత నిధులతో సంఘం గోదాముపై నూతనంగా రైతు శిక్షణా కేంద్రంను, కార్యాలయాన్ని నిర్మించాలని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణించారు. ప్రభుత్వం సన్న రకాల వడ్లకే కాకుండా దొడ్డు వడ్లకు కూడా ప్రభుత్వం రూ.500 బోనస్‌ను అందించాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎంఎఓ ముత్యాల నాగరాజు, సిఇఓ రమేష్, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, గుండెబోయిన రూపమ్మ, క్రిష్ణ, వెంకటయ్య, శ్రీశైలం, పద్మ, దుబ్బాక శిశిధర్‌రెడ్డి, బాలరాజు, సూర, మాజీ ఎంపిటిసి బూర్గు కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ సంజీవరెడ్డి, రమేష్, పాండురెడ్డి, రాంరెడ్డి, నర్సింహా, అంజిరెడ్డి, యాదయ్య, మాధవరెడ్డి, మల్లయ్య, శ్రీను, అశోక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

నిడమనూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్తః



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని లావూరి బాలునాయక్ అన్నారు. శనివారం నిడమనూరు మండల పరిషత్ కార్యాలయంలో అయనను నిడమనూరు ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గత పది సంవత్సరాలుగా ముకుందాపురం హెచ్ఎంగా, నిడమనూరు, హాలియా, పెద్దవూర మండలాల ఇన్‌చార్జి మండల విద్యాధికారిగా పని చేశారు. ప్రస్తుతం బాలునాయక్ మిర్యాలగూడ విద్యాధికారిగా బదిలీపై వెళ్లారు. అయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నిడమనూరు మండలంలోని పీఆర్‌టీయూ మండల అధ్యక్షులుగా పాంపాటి శ్రీనివాస్, వట్టె రాములు, వెంకటరెడ్డి, గౌతమ్, కోటయ్య, కొండల్, సురేందర్‌రెడ్డి, నరసింహ తదితరులు ఉన్నారు.

## పీఆర్‌టీయూ టీఎస్ నూతన కమిటీ ఎన్నిక

నిడమనూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్తః

పీఆర్‌టీయూ టీఎస్ నల్లగొండ జిల్లా కార్యవర్గానికి శనివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా రాములు జడ్పీహెచ్ఎస్ ఎర్రబెల్లి, అమిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎంపీపీఎస్ ముకుందాపురం, జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీధర్ జడ్పీహెచ్ఎస్ ఊట్కూరు, రవికాంత్‌రెడ్డి ఎంపీపీఎస్ వెనిగండ్ల, జిల్లా కార్యదర్శులుగా మల్లారెడ్డి జడ్పీహెచ్ఎస్ ఎరబెల్లి, నాగయ్య ఎంపీపీఎస్ తుమ్మడం, జిల్లా మహిళా కార్యదర్శిగా కె. శ్యామల ఎంపీపీఎస్ గుంటిపల్లి , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్. శ్రీహరి ఎంపీపీఎస్ సోమవారిగూడెం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి పాంపాటి శ్రీనివాసులు, మంత్రాల సురేందర్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.

## డిండి యువత చేయూత

డిండి,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త



డిండి యువత చేయూత అనే నినాదంతో డిండిలో ఎవరు మృతిచెందిన కులమతాల కతీతంగా ప్రతి ఒక్కరికి ఏదో ఒకరంగా సహకరం చాలన్న లక్ష్యంతో ఏర్పాటైన డిండి యువత చేయూత సభ్యులు శనివారం డిండికి చెందిన చేమాను లక్ష్మమ్మ మృతిచెందడంతో రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్బుల్ ఖయ్యుమ్, నూనె జనార్ధన్, కొంపెల్లి వేణుగోపాల్, కొట్ర మధు, దుబ్బ రవి, గుర్రం శేఖర్, కటికర్ల లింగమయ్య, డిజె మల్లేష్, మునగపాటి శ్రీను, చింతపల్లి నరేష్, బిక్కుమండ్ల రంగయ్య, నూకం ఆంజనేయులు, బొల్లె శైలేష్, పులిగిల్ల శ్రీపతిరావు, రమేష్ గోల్డ్, మాడిశెట్టి సత్యం(ఎస్ఐ) తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

డిండి,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త




డిండి మండల కేంద్రంలో సిపిఐ ప్రజాభవన్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ పాల్గొని మాట్లాడారు. 12 ఏళ్ల వయసులో భారతీయులు అమరులైన జలియన్ వాలాబాగ్‌ను సందర్శించి దేశం కోసం విభిన్న పోరాట మార్గాన్ని భగత్‌సింగ్ ఎంచుకున్నారన్నారు. ఢిల్లీ నడివీధుల్లో ఎర్ర గులాబీపూలు వెదజల్లుతూ ప్రజలను చైతన్యం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఐవైఎఫ్ చెరుకుపల్లి గ్రామ శాఖ కార్యదర్శి నాయక్ మధుకర్, బుషిపాక గోవర్ధన్, ప్రవీణ్, వెంకటేష్, హనుమంతు, రాము, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

**చిట్యాల, సెప్టెంబర్ 28,(ప్రభాతవార్త):**

రక్తదానంతో మరొకరి ప్రాణ నిలుపవచ్చున్నని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సిఐ నాగరాజులు అన్నారు. శనివారం స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో



మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ మరియు ఆసరా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, మాజీ ఎంపిటిసి సభ్యులు గుండబోయిన సైదులు, యూత్ ఫెడరేషన్ నాయకుడు జిట్ట బిక్షం, బొబ్బల రాంరెడ్డి, సంధు సైదులు, చొల్లేటి శ్రీకాంత్ చారి, కొల్లూరు శ్రీకాంత్, తీగల శివ, మేడి హరికృష్ణ, కురుమేటి నవీన్, లవకుమార్, మిర్యాల సంతోష్, కారింగ్ మహేష్, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

# ధరలు అదుపు చేయడంలో ప్రభుత్వ విఫలం

**చిట్యాల, సెప్టెంబర్ 28,(ప్రభాతవార్త):**

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయటంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో శనివారం సిపిఎం గ్రామశాఖ



మహాసభకు హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ధరలు తగ్గినా, భారత దేశంలో పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు తగ్గించకపోవటం వల్ల ప్రజల నుంచి రెండు లక్షల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నలభై రెండు లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ జరుగుతుందని ప్రభుత్వం చెప్పినా ఆచరణలో ఇరువై రెండు లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఇంకా ఇరవై లక్షల మంది రైతులు బ్యాంకులు చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రుద్రవరం మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు చొప్పరి లింగయ్య, గుండాల యాదయ్య, మాజీ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి, పాలమాకుల అర్జున్, చొప్పరి అంజయ్య, పోతులూరి లింగయ్యవారి, బొబ్బిలి వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూలమాల వేసి నివాళులర్పించిన చందా రామమూర్తి

**కేతేపల్లి, సెప్టెంబర్ 28,(ప్రభాతవార్త):**

కేతేపల్లి మండల కేంద్రంలో అనారోగ్యంతో మరణించిన రిటైర్డు టీచర్ కాకుమాను థామస్ మరియు బందా శౌరీల పార్థివదేహాన్ని ఆర్యవైశ్య మండల అధ్యక్షులు చందా రామమూర్తి సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరితో పాటు రిటైర్డ్ టీచర్ బంద లుబేత్, కేతేపల్లి గ్రామశాఖ పార్టీ నాయకులు జటంగి వెంకటనర్సయ్య, ఏ. మహేందర్‌రెడ్డి, ఏ. వీరాచారి, యం. సల్మాన్, ఏ. వెంకట్, బి. ముత్తయ్య, జె. వెంకన్న, ఏ. కిరణ్, తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# ఆర్థిక సాయం అందజేసిన దైద రవీందర్

**కేతేపల్లి, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త):**

తుంగతుర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గూడపూరి రోశయ్య ఇటీవల విద్యుత్ కరెంట్ షాక్ గురై చనిపోవడంతో శనివారం



దశదినకర్మలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వీరితో పాటు తుంగతుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాల్వాయి వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కపాక పెద్ద వెంకన్న, పాల్వాయి విద్యాసాగర్, కొండ అశోక్, కొండ కృష్ణ, మోత్కూరి వీరయ్య, వెంకన్న, లక్కపాక నాగయ్య, సైదులు, రాజు,కృష్ణ, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని వినతి

**చిట్యాల, సెప్టెంబర్ 28,(ప్రభాతవార్త):**

చిట్యాల మున్సిపల్ సిబ్బందికి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కమీషనర్ వీరేంద్రకు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి



సంవత్సరం మాదిరిగానే కార్మికులకు దుస్తులు, చెప్పులు, నూనె, టవల్స్, గ్లౌజులు తదితర వస్తువులతో పాటు ఆదివారం సెలవు ఇవ్వాలని కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, యూనియన్ నాయకులు బాకీ అండాలు, పాల వరలక్ష్మి, కవిత, లక్ష్మయ్య, దుర్గేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 25ను సవరించాలని నిరసన వ్యక్తం

**మద్దిరాల, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):**

టీపీటీయు ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి జాక్టో పిలుపు మేరకు జీవో నెంబర్ 25ను సవరించాలని కోరుతూ మండల పరిధిలోని కుక్కడంలోని జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో విధులకు హాజరై నల్లబ్యాడ్జీలను ధరించి భోజన విరామ సమయంలో టీపీటీయు రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో నెంబం 25 ప్రకారం ఒకటి నుండి 60మంది విద్యార్థులకు బోధించడానికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలనడం సరైనది కాదని తరగతి గదికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని మండలానికి ఎంఈవోను నియమించడం హర్షించదగ్గ విషయమని అదేవిధంగా ఇన్చార్జి ఉపాధ్యాయులు కాకుండా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు కల్లూరి నాగయ్య, ప్రధానోపాధ్యాయులు కృపా రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో చైన్ స్నాచర్ హల్చల్

**నల్లగొండ, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):**

స్నాచర్ హల్చల్ చేస్తూ ఓ మహిళ మెడలక్ష 2 తులాల బంగారు గొలుసును శుక్రవారం రాత్రి చోరీ చేశాడు. సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మారుతీనగర్‌కు చెందిన గడ్డం కమలమ్మ ముషంపల్లి రోడ్డులో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె వెంట నడుచుకుంటూ వెళ్లుతుండగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె వెంట నడుచుకుంటూ వచ్చి మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్లిపోయాడు. వెంటనే తేరుకున్న మహిళ అరుపులు చేయగా దొంగ పారిపోయాడని ఆమె ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు వన్‌టౌన్‌లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అలాగే సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్న ట్లు తెలిపారు. ఒంటరిగా వెళ్లే మహిళలు మీ వెంట ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వస్తున్నట్లు అనుమానం వస్తే డయల్ 100కి కాల్ చేయాలని, అలాగే మీ ప్రాంతంలో అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే తెలపాలని కోరారు.

# బాధిత కుటుంబానికి నగదు అందజేత

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 28,(ప్రభాతవార్త):**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రాచమల్ల లింగయ్య ఇటీవల మృతి చెందగా తెలంగాణ డైయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి శనివారం



గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా పంపించిన రూ. 10వేల నగదును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్టు సభ్యులు మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి సభ్యుడు పోలగోని స్వామి, సీనియర్ నాయకుడు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, జనపాల శ్రీను, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, మేడబోయిన శ్రీనివాస్, మర్రి శ్రీకాంత్, కురువటి లింగయ్య, బోయ స్వామి, మర్రి అశోక్, జనపాల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 28,(ప్రభాతవార్త):**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జోగు కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆ పార్టీ నాయకులు అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు పోగుచేసిన రూ. 21వేలు నగదును మృతుడి కుమారుడికి శనివారం అందించి ఔదార్యం చాటుకున్నారు. అంతకుముందు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, సీనియర్ నాయకుడు బండ అంజయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రయ్య, దేవాలయ చైర్మన్ బండ లింగస్వామి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ మాజీ చైర్మన్ అంతటి శ్రీనివాస్, నాయకులు కాసర్ల నర్సింహా, బుస్సు మధుసూదన్, బొడిగె బాలరాజు, అన్నెబోయిన రమేష్, రెడపాక యాదయ్య, కుంభం భాషయ్య, కుక్కల శ్రీరాములు, నక్కెర్తి శ్రీను, దొంతరబోయిన శేఖర్, బండ భిక్షం, జోగు రామకృష్ణ, మిద్దెల మధు, బడే రవి, జవాజి నర్సింహా, చెరుకు వెంకటేష్, గోపగోని సైదులు, కుంభం వెంకటేశం, జవాజి మహేష్, జవాజి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సారెస్పీ కెనాల్ మట్టి అక్రమ వ్యాపారం

### అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఆర్ఎస్పి కెనాల్ ఇరిగేషన్ అధికారులు ఎక్కడ

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని వెలిశాల పరిధిలో ఎస్సా రెస్పీ కాలువకు ఉన్న మట్టిని ప్రైవేట్ వ్యక్తులు ఏలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారని ఇక్కడ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత వారం రోజుల నుండి వందల టిప్పర్ల ద్వారా మట్టిని తీసుకెళ్తున్నారని ఏలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయాలలో మట్టి తోలుకోని మట్టి వ్యాపారం చేస్తున్నారని ఈ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఇరిగేషన్ వారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఇక్కడ ప్రజలు అంటున్నారు. గతంలో ఎస్సా రెస్పీ కెనాల్ వెంబడి కిలోమీటర్ల పొడుగు కెనాల్‌కు ఇరువైపులా మట్టిని లేకుండా తోలుకున్నారని కెనాల్ చుట్టుపక్కల ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం వచ్చినప్పుడు కెనాల్‌కు గండ్లు పడితే గండ్లు కూడపడానికి మట్టిని కొని తీసుకోచ్చి గండ్లు పూడ్చవలసిన పరిస్థితి ఎదురవుతుందని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. మన మట్టిని అమ్ముకొని మరల గండ్లు పూడ్చడానికి మట్టిని కొనుక్కోని పూడ్చుకోవాల్సి న పరిస్థితి ఎదురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సా రెస్పీ కెనాల్ ఇరిగేషన్ డిఈ ఏఈ మరియు కెనాల్‌పై పనిచేసే వ్యక్తులు ఎవరికి చెప్పిన ఫలితం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మట్టి తోలుకోని అధికారులకు ఎంతో కొంత ముడుపులు ముట్ట చెబుతున్నారని ఇక్కడ ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో పై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందన లేదని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ మట్టి వ్యాపారులపై కొరడా ఝులిపించాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.





# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

సహకార సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం అడ్డగూడూరు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కొప్పుల నిరంజన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 269 కోట్లతో బునాదిగాని కాలువను పూర్తిచేసేందుకు సీఎంకు ప్రతిపాదనను పంపగా సీఎం అంగీకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో టెండర్ వేయించి కాలువను పూర్తి చేయించి ధర్మారం చెరువును నీటితో నింపి ఈ ప్రాంత రైతాంగానికి త్రాగు, సాగునీరు అందిస్తానని అన్నారు. గంధమల్ల కాల్వ ద్వారా మోత్కూర్ బిక్కేరువాగులోకి రానున్న మూడు రోజుల్లో నీటిని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. బీక్కేరు వాగులో నిర్మించిన చెక్ డాంల వద్ద నీటి నిల్వలను చూసి ముఖ్యమంత్రి మురిసిపోతున్నారని ఆయన అన్నారు. రుణమాఫీ సర్వే జరుగుతుందని, రెండు లక్షలకు పైబడిన డబ్బులను రైతులు చెల్లించే 2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందని భరోసా కల్పించారు. నూతన వ్యవసాయ పంట రుణాలకు రూ.1.5 కోట్లు అవసరమని చైర్మన్ నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత చైర్మన్‌తో మాట్లాడి సహకార సంఘానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. జిల్లా మంత్రుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణం కొరకు కృషి చేస్తానని చెప్పారు. ఇసుక రవాణాను అడ్డుకుంటానని, ఎన్నికల్లో ఇచ్చిన మాటకు తాను కట్టుబడి ఉన్నానని ఆయన అన్నారు. ఎంతోమంది మహానుభావులు జనం కోసం జీవించారని తాను కూడా జనం కోసమే జీవిస్తానని వివరించారు. అనంతరం మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన జూనియర్ లైన్మెన్ షేక్ మోసిన్ పాషా ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాషా కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రయ్య, మాజీ చైర్మన్ హనుమంతరావు, మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్, నాయకులు నిమ్మనగోటీ జోజి, పాశం సత్యనారాయణ, సహకారం సంఘం సభ్యులు, రైతులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

### సర్టిఫికెట్ల జారీపై విచారణకు ఆదేశం

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఓపి రిజిస్టర్లు, ఎఎంసి వార్డులను కలెక్టర్ పరిశీలించారు. టీహబ్ పరిశీలించి సిబ్బంది వివరాలు రక్త పరీక్షలు



కేంద్రాన్ని రేడియాలజీ అల్ట్రా స్కాన్ రోజుకు ఎన్ని జరుగుచున్నవో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్ కొరకు స్థలాన్ని పరిశీలించారు. త్వరలో సూర్యాపేటలో కూడా సెంట్రల్ ట్రక్ షోరూం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సదరన్ క్యాంప్ సర్టిఫికెట్ల విషయంలో పలు ఆరోపణలు వస్తున్నాయని ఇట్టి ఆక్రమాలపై విచారణకు ఆదేశించినట్టు కలెక్టర్ తెలిపారు. సదరన్ క్యాంపు నిర్వహణ సర్టిఫికెట్ల జారీ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే మందుల సామేల్

*మద్దిరాల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రాజునాయక్ తండాలో వరి పంట పొలాలు ఎండిపోకుండా వెంటనే ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని తెలపగా అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్ ఫార్మర్‌ను



ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని ఎస్సా రెస్సీ ద్వారా నీళ్ల రైతులకు, రెండు లక్షల రుణమాఫీ, రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నది అన్నారు. అనంతరం మండలంలోని కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఏడుగురికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఫ్రాంక్లిన్ డీఐ శ్రీనివాస్, ఏడీ శ్రీనివాస్, ఏఈ సురేందర్ నాయక్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ అమీన్ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, పచ్చిపాల వెంకన్న యాదవ్, కొంపల్లి మల్లా రెడ్డి, పులిగిల్ల లింగన్న, పాల బిందెల శ్రీనివాస్, వెంకటాచారి, నాగు నాయక్, లింగానాయక్, సుధాకర్ నాయక్, సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చిరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జానా

*పెద్దవూర, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

బట్టుగూడ గ్రామానికి చెందిన చెన్ను అచ్చిరెడ్డి మరణించిన విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి జానారెడ్డి చెన్ను అచ్చిరెడ్డి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదిరతులు ఆయన వెంట ఉన్నారు.

# మిర్యాలగూడలో రామ్‌నగర్ బన్నీ మూవీటీమ్ సందడి

**-సృజనాత్మకతతో వ్యవహరిస్తే సినిమా అవకాశాలు మెండు**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని కెల్ఎన్ జూనియర్ కళాశాలలో రాంనగర్ బన్నీ మూవీ యూనిట్ సందడి చేసింది. వచ్చే నెల 4న విడుదలయ్యేరామ్‌నగర్ బన్నీ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మిర్యాలగూడలో పర్యటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్‌మాట్లాడుతూ రాంనగర్ బన్నీ సినిమా సక్సెస్ కావాలని అకాంక్షించారు. అర్ధవంతమైన వినోదం, సందేశాత్మక చిత్రాలకు ప్రియారిటీ ఇస్తూముందుకు సాగాలని దర్శక నిర్మాతలను కోరారు. ఈ కార్యక్రమంలో సినిమా హీరో చంద్రహాస్, దర్శకుడు శ్రీనివాస్‌మహాత్, నిర్మాత మలయజ ప్రభాకర్, హీరోయిన్లు విస్మయశ్రీ, రిచాజోషి, అంబికావాణి, ప్రముఖ నటుడు ప్రభాకర్, కెఎల్ఎన్ విద్యా సంస్థల డైరెక్టర్స్ నరేందర్‌రెడ్డి, పిఎల్ఎన్‌రెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.విజేత కళాశాలలో..సామాజిక స్పృహతో సామాజిక బాధ్యతతో సమాజ అభివృద్ధి కొరకు పనిచేసే లక్ష్యంతో యువత సృజనాత్మకతతో వ్యవహరిస్తే సినిమా రంగ అవకాశాలు మెండుగా ఉంటాయని విజేత




కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీకళాశాలలో టివి ప్రభాకర్ నేతృత్వంలో రూపుదిద్దుకున్న రామ్‌నగర్ బన్నీ సినిమా ప్రోమో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలే కాక వినోదాత్మకమైన సినిమా రంగంలో రాణించడానికి అవసరమైన వనరులు తమ కళాశాలలో ఉన్నాయన్నారు. టివి ప్రభాకర్ మాట్లాడుతూ సినిమా ప్రపంచం విజేత కళాశాల ముంగిటకు వచ్చిందని, తన జీవితంలో నాటరకంగంలో రాణించడానికి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొనన్నారు. తన వారసుడిగా తన కుమారుడు ఈ సినిమాలో హీరోగా నటించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.చంద్రహాస్ స్టెప్పులు వేసి డైలాగులతో ప్రాంగణంలో అదరగట్టారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ, సినిమా బృందం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌ను యువత అదర్శంగా తీసుకోవాలి

**-కుర్రా సైదానాయక్**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*




భగత్‌సింగ్‌ను యువత అదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో స్థానిక ఎస్టీబాలికల హాస్టళ్లలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువతి, యువకుల గుండెల్లో చేరగని ముద్రవేసిన వ్యక్తి భగత్‌సింగ్ అన్నారు.దేశంలో మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా యువతి, యువకులు పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వదూద్, ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి సుమాన్, మండల కార్యదర్శి వీరన్న, అనిల్, ఉపేందర్‌స్వామి, కళ్యాణ్, హరి,వినోద్, గాయత్రి, మమత, మధులత, భవాని, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

*వేములపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పాఠశాల ఉపాధ్యాయులు జగన్‌మోహన్, అమరేందర్‌రెడ్డిలు అన్నారు. శనివారం వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న లక్ష్మణ్‌నాయక్ పధో న్నతిపైమండల ఎంఇఓగా వెళ్తున్న సందర్భంగా అయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధీర్ఘకాలం విద్యావ్యవస్థలో వివిధ హోదాల్లో అంకితభావంతో పనిచేసిన ఎంతో మంది విద్యార్థులకు బంగారు భవితను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మైనం కృష్ణయ్య,శ్రీధర్, చైతన్య, లత, విజయనిర్మల, జనార్ధన్, జయమ్మ, కంరూనీసా, దేవేందర్‌రెడ్డి, సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం..లోక్‌అదాలత్‌లో 687 కేసులు పరిష్కారం

**-జిల్లా ఐదవ అదనపు జడ్జి వేణు**




*మిర్యాలగూడ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా ఐదవ అదనపు జడ్జి వేణు అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక కోర్టు అవరణలో జరిగిన జాతీయలోక్‌అదాలత్‌కు ముఖ్యఅతిధిగా హాజరై అయన మాట్లాడుతూ ప్రజలు క్షణికావేశానికి పోయి కేసులు పెట్టుకొని మానసిక అందోళనలకు, అర్థిక నష్టాలకు గురికావద్దని సూచించారు. గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు వివిధ రకాల సమస్యలు, ఘర్షణలు, అర్థిక లావాదేవీలకు సంబంధించి కోర్టుల చుట్టూ తిరిగేవారు అవేశంతో కాకుండా వివేకంతో అలోచించి ముందుకు సాగాలన్నారు. నేటి లోక్‌అదాలత్‌లో ఏండ్ల తరబడిఅపరిష్కృతంగా ఉన్న 687 కేసులకు రాజీ కుదిరిందన్నారు. లోక్‌అదాలత్‌లో పాల్గొన్న కక్షిదారులకు మిర్యాలగూడ లయన్స్‌క్లబ్ అధ్వర్యంలోపులిహోర ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు స్వర్ణలత, సుమబాల, అపూర్వ రవళి, శ్రీదేవి, లోక్‌అదాలత్ డివిజన్ బ్రాంచ్ సభ్యులు మట్టయ్య, రాజశేఖర్, వెంకన్న, జ్యోతి, ప్రభాకర్, వేలాద్ర, గంగాభవాని, సురేష్, మల్లేష్, లింగయ్య, లయన్స్‌క్లబ్ సభ్యులు ఎ.లింగయ్య,సాధినేని శ్రీనివాస్‌రావు, రాములు, కోల సైదులు, శ్రీనివాస్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మున్సిపల్ కేంద్రంలోని 13 వార్డుకు చెందిన చేనేత కార్మికుడు మారేపల్లి శేఖర్ అనారోగ్య కారణంగా ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంబానికి పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులు, డబ్బులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సూరపల్లి రమేష్, పద్మశాలి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు సూరపల్లి రాము, అధ్యక్షులు గంజి యుగంధర్, ఉపాధ్యక్షులు రుద్ర చంద్రప్రకాష్, ఆడపు అరవింద్, తాటిపాముల ధర్మేందర్, మద్దిరాల మహేష్, భూషణ్ శీను, భోగ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

## పంచాయతీ తుది ఓటరు జాబితా విడుదల

*త్రిపురారం,28సెప్టెంబర్,ప్రభాతవార్త:*



రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటరు తుది జాబితాను ప్రదర్శించారు.పార్లమెంట్ ఎన్నికల ఓటరు జాబితా ప్రామాణికంగా తయారు చేసిన మండలంలోని 32 గ్రామ పంచాయతీలను 270 వార్డులకు సంబందించి ఈ నెల 21వరకు స్వీకరించిన అభ్యంతరాలను పరిశీలించిన అధికారులు ఒకే కుటుంబం ఒకే వార్డులో ఉండే విదంగా రూపొందించిన ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను ఆయా గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రదర్శించారు.

## పంచాయతీ తుది ఓటర్ జాబితా విడుదల: ఎంపిడిఓ శేషగిరిశర్మ

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం మిర్యాలగూడ ఎంపిడిఓకార్యాలయంలో తుది జాబితాను ప్రదర్శించారు. అనంతరం ఎంపిడిఓ శేషరిగిశర్మ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ మండల పరిధిలోని గ్రామపంచాయతీల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాను కార్యాలయంలో ప్రదర్శించారు. మిర్యాలగూడం మండలంలో మొత్తం46 గ్రామపంచాయతీలు 394 వార్డుల్లో 54,468 మంది ఓటర్లుగా నమోదు అయినట్లు అయన పేర్కొన్నారు. జాబితా ప్రదర్శనను నాయకులు ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఇ వరలక్ష్మి, ఎంపిఓ మాతంగి రమేష్, సీనియర్ అసిస్టెంట్ జమీల్‌పాషా, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, అపరేటర్లు మౌనిక, నారాయణదాస్ మణి తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత జాషువాను అదర్శంగా తీసుకోవాలి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



కులమతాలకతీతంగా పేదలు పీడిత ప్రజల పక్షాన పోరాడిన కవి గుర్రం జాషువా అని ప్రధానోపాధ్యాయులు శిరీష, ఉపాధ్యాయులుగుడిపాటి కోటయ్యయాదవ్‌లు అన్నారు. ప్రజాకవి గుర్రం జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ మండలంజప్తివీరప్పగూడెం ఉన్నత పాఠశాలలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూనేటి యువత జాషువాను అదర్శంగా తీసుకొని సమాజ ఉద్దరణలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.దామోదర్‌రెడ్డి,పి.జగదీశ్వర్‌రెడ్డి, వి.మాధవి, డి.జలరాం, ఎస్.చంద్రకళ, రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో ఓటర్ల తుది జాబితా ప్రదర్శన



పెన్‌పహాడ్,28సెప్టెంబర్,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిద్ధం అవుతున్నతరుణంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుంది.పంచాయతీలలో వార్డులవారిగా జాబితాను సిద్ధం చేశారు. ఇటీవల ఓటర్ల జాబితా ముసాయిదాను పంచాయతీ కార్యాలయాల్లో విడుదల చేసిన సంగతి తెలిసిందే.ఓటర్ల జాబితాపై మండలంలోని వివిధ గ్రామాల్లో అభ్యంతరాలు వ్యక్తంచేశారు. వీటన్నిటినీ పరిష్కరించిన అధికారులు తుది జాబితాను శనివారం ప్రకటించారు.29 గ్రామ పంచాయతీల్లో 256 వార్డులకుగాను పలు వార్డులకు సంబందించి అభ్యంతరాలను పరిష్కరించినట్లు ,జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తుది జాబితా విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.అన్ని గ్రామపంచాయతీలకు సంబందించిన వార్డులవారిగా ఓటర్లతో జాబితాను ఆయా గ్రామపంచాయతీలలో ప్రదర్శనకు పెట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పెన్‌పహాడ్ గ్రామంలో 10వార్డులకు సంబందించిన ఫోటో జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు గ్రామ కార్యదర్శి నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ విజయ,కారోబార్ శ్రావణ్,,గ్రామ ప్రజలు మధు,భిక్షం,సైదులు ˇతదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లె పచ్చదనంతో కళకళలాడాలి

### ఎంపిడిఓ వెంకటేశ్వరరావు



పెన్‌పహాడ్,28సెప్టెంబర్,ప్రభాతవార్త:

ప్రతి పల్లె పచ్చదనంతో కళకళలాడాలని ఎంపిడిఓ జంజనం వెంకటేశ్వర్‌రావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. చీపురు పట్టి చెత్తను ఊడ్చి పారిశుధ్యపనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం మండలంలో విజయవంతంగా నడుస్తుందన్నారు.ఆరోగ్యవంతమైన సమాజంలో కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి బాధ్యత అన్నారు.గ్రామాల్లో పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని సిబ్బందికి తెలియజేశారు.ప్రజల ఆరోగ్యం కొరకు ఎక్కడ కూడా మురుగు నీరు నిలువలేకుండా చూడాలని,దోమల వ్యాప్తి అరికట్టేందుకు,అవి కుట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపివో సంజీవ్,ఎపివో రవి,గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ శ్రవణ్,ఫీల్డ్ అసిస్టెంట్ కవిత,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ సిబ్బంది ఎల్లమ్మ, నీరజ,ం ˇజిత,రమణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య పటిష్టతలో బాలాజీ నాయక్ సేవలు అభినందనీయం

### ఎంఈవో రవి



త్రిపురారం,28సెప్టెంబర్,ప్రభాతవార్త:

క్రమశిక్షణ పట్టుదలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుతోపాటు ప్రత్యేక కార్యాచరణతో విద్యాప్రమాణాల మెరుగు,ప్రభుత్వ విద్యావ్యవస్థ పటిష్టతకు బాలాజినాయక్ చేసిన సేవలు అభినందనీయం అని మండల విద్యాధికారి రమావత్ రవి అన్నారు. శనివారం స్థానిక మానవ వనరుల కేంద్రంలో ఇప్పటివరకు ఇక్కడ ఎంఈవోగా పని చేసిన బాలాజీ నాయక్ వీడ్కోలు సమావేశంలో వివిద ఉపాద్యాయ సంఘం నాయకులు,పలువురు ఉపాద్యాయులు ఆయనను ఘనంగా పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా నిడమనూరు ఎంఈవో లావురు వెంకన్న నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధామ్యాలమేరకు నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రమాణాలను మెరుగు పరచ డంతోపాటు మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను పునరుద్దరించడ ం,వాట ిలో మౌలిక సదుపాయాల కల్పన,10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాల సాధనలో ఆయన విశేష కృషి చేశారని తెలిపారు.అదేవిదంగా ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం కొరకు అందరి సమన్వయసహకారంతో పని చేశారని అన్నారు. అనంతరం నూతన ఎంఈవోగా పదవీబాధ్యతలు చేపట్టిన రమావత్ రవిని పలువురు ఉపాద్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాద్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి,కందుకూరి బాబు,గంగాధర్‌రావు, రవికుమార్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికంటి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ,శ్రీనివాసాచారి, విజయలక్ష్మి,వెంకట్‌రెడ్డి,హనుమ సక్రు,రామ్‌రెడ్డి,రామేశ్వరి,వరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

త్రిపురారం,28సెప్టెంబర్,ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు శనివారం స్థానిక పిహెచ్‌సిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికాఇర డా.ఆర్.శంకర్ మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని ఈ నెల 17నుండి వచ్చేనెల 2 వరకు ఆరోగ్య కేంద్రం పరిధిలోని 22 గ్రామపంచాయతీలలోని పారిశుధ్య కార్మికులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాల సేకరణతో ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందిస్తామన ్నారు.త్రిపురారం, నీలాయిగూ డెం,అ ంజనపల్లి గ్రామ పంచాయతీలకు సంబందించిన సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా పారిశుధ్య కార్మికులు గ్రామాల్లో స్వచ్ఛదన ం-పచ్చదనం కార్యక్రమంతోపాటు పరిసరాల పరిశుభ్రత,తదితర అంశాలలో వారు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో మాతంగి వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్,ఆదాసి శ్రీను, గంటెపొంగు అవినాష్,సూపర్వైజర్ కమలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ వెంకన్న, పుట్టా గోపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.







## ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి

పెన్‌పహాడ్,28సెప్టెంబర్,ప్రభాతవార్త:



ఆరు గ్యారెంటీల పేరుతో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తక్షణమే వాటిని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు.శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారులు ప్రజలనుండి స్వీకరిస్తున్న ధరకాస్తులను పరిశీలించి వెంటనే అమలు చేయాలని కోరారు.గత కెసిఆర్ ప్రభుత్వం అనేక సమస్యలు సర్వే చేసి ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు.ఈ ప్రభుత్వం కూడా వారి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని లేనిఎడల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.అందరికీ ప్రజా పథకాలు అందేలా చూడాలన్నారు.తెలంగాణ ఉధ్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ తెలంగాణ ఉధ్యమకారులుగా గుర్తించాలని,బైండోవర్ కేసులను కూడా పరిగణలోకి తీసుకొని ఉధ్యమకారులుగా గుర్తించి వారికి 250 గజాల స్థలం ఇవ్వాలని,వారికి తగిన న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వై.సింహాద్రి,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కత్తి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి

### .పలువురి సంతాపం

మోతె,28సెప్టెంబర్,ప్రభాతవార్త:

గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొడకండ్ల రామ్‌రెడ్డికి (65) గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండా మృతి చెంది నట్లు తెలిపారు.రాంరెడ్డి పార్థీవ దేహానికి మండల రేషన్ డీలర్లు పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం కుటు ంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నివాళ ులర్పించి నవారి లో రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు కోరిపెల్లి విక్రమ్, నవిలే రామకోటయ్య, ప్రభాకర్, నరసయ్య, సీతారాములు, ఆయా గ్రామాల పలువురు నాయకులు ఉన్నారు.



## తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ కార్యవర్గ ఎన్నిక

మోతె,28సెప్టెంబర్,ప్రభాతవార్త:

జివో నెంబర్ 28 అనేది శాస్త్రీబద్ధంగా లేదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చుపల్లి శంకర్ రావు అన్నారు.మండల కేంద్రంలో నూతన కార్యవర్గ ఎన్నికల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక విద్యావ్యవస్థ బాగు పడాలంటే తరగతికి ఒక ఉపాద్యాయులు ఉండాలన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.నూతన మండల అధ్యక్షులుగా సంగెం వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా పెరుమల్ల వీరబాబు, మహిళా కార్యదర్శిగా అనురాధ, కార్యవర్గ సభ్యులుగా మధుసూదన్‌రావు, ముంత శ్రీనివాస్, అంజయ్య,గునగంటి కృష్ణలను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఎన్నికకు సహకరించిన ఉపాద్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం పట్ల తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

## క్రీడలతో క్రమశిక్షణ మానసిక ఉల్లాసం

**ఆలేరు (ప్రభాతవార్త):**

క్రీడలతో క్రమశిక్షణ మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68వ పాఠశాల క్రీడలు పురస్కరించుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్బాల్ అండర్ 17 బాల బాలికల పోటీలు, ఎంపిక క్రీడను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో క్రీడల పిరియడ్ తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులు చెడు మార్గాలను ఎంచుకోకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొని యాదాద్రి భువనగిరి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పర్ శంకరయ్య, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి గడసంతుల మధుసూదన్, పూల నాగయ్య, మాదాని జోసెఫ్, బాలాజీ, గోపాల్, రఘువీర్, సింగ్, మల్లేష్, వెంకటరెడ్డి, భాస్కర్, వినోద్ కుమార్, రీటా వసంత కుమారి, కవిత, నాగలక్ష్మి, సునీత, నిర్మల, శ్రీలత, మనీషా, కోచ్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి వార్త

## భగత్ సింగ్ వీరోచిత పోరాటలు ఆదర్శనీయం

**ఆలేరు (ప్రభాతవార్త):**



భగత్ సింగ్ వీరోచిత పోరాటాలు ఆదర్శనీయమని యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్ అన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు పురస్కరించుకొని శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం తన చివరి శ్వాస వరకు ఉరి కుంభం ఎక్కించి ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పేట 6వ వార్డు యూత్ అధ్యక్షులు పర్సి నరేష్, ముక్క వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# శారీర వ్యాయామంతో గుండె జబ్బులు దూరం

### -జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద

**భువనగిరి (ప్రభాతవార్త):**

శరీర వ్యాయామంతో గుండె జబ్బులను దూరం చేయవచ్చునని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద అన్నారు. శనివారం ఆమె ప్రపంచ గుండె దినోత్సవ సందర్భంగా తంగడపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిరోజు శారీరక వ్యాయామము చేయాలని, పండ్లు శాకాహారపు ఆహార పదార్థాలు అలవాట్లు పెంచుకోవాలని, పీచు పదార్థాలు ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని, శారీరక శ్రమ ఉండాలన్నారు. ఏ విధంగా మధుమోహము, హైపర్ టెన్షన్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా పడాలని, ప్రతి ఒక్కరూ బీపీ, షుగర్ టెస్టులు చేయించుకోవాలని, దానికి తగ్గట్టుగా మందులు వాడాలని, మానసిక ఒత్తిడికి గురికావద్దన్నారు. డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే దురదవాట్ల నుంచి దూరంగా ఉండి పొగ త్రాగరాదని, పొగ ఉత్పత్తులను, గుట్కా, పాన్ పరాగ్ తినరాదని, ఆల్కహాల్ తాగరాదని, ప్రాసెస్డ్, స్టోరుడు ఆహార పదార్థాలు తీసుకోరాదని, ఉప్పు ఎక్కువగా తీసుకోరాదని, మానసిక ఒత్తిడికి గురికావద్దని, వేపుడు పదార్థాలు తినరాదన్నారు. డాక్టర్ సంపత్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఎంత సంపాదించినా ఆరోగ్యం తర్వాత నేనని, ప్రతి వ్యక్తి శారీరక వ్యాయామం, మంచి ఆహారపు అలవాట్లు పాటించినట్లయితే ఎలాంటి గుండెపోటులకు గురికారని, మానసిక ఆందోళనలను తగ్గించుకొని ప్రణాళిక బద్ధంగా జీవితం కొనసాగినట్లయితే ఆరోగ్యవంతంగా జీవిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యనారాయణ, ఇస్తారి, శశికళ, ఝాన్సీ, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**ఆలేరు (ప్రభాతవార్త):**



రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మండల పశు సంవర్ధక అధికారి చైతన్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రేబిస్ ప్రాణాంతకర వ్యాధి అని అన్నారు. కుక్క కాటు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కుక్క కరిచిన వెంటనే శుభ్రమైన నీటితో కడగాలని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉదయ, ప్రభాకర్ వారే, ప్రిన్సిపల్ శ్రీశైలం రెడ్డి, కళాశాల సిబ్బంది బాలలక్ష్మి, చంద్రశేఖర్, వెంకటేష్, నవీన్ కుమార్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల ఐక్యత అభినందనీయం

**గుండాల (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం 31వ వార్షిక మహాసభను సంఘం చైర్మన్ దుడక ఉప్పలయ్య అధ్యక్షతన సంఘ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ అధికారి ఎండి ఖమీల్ మాట్లాడుతూ.. జిల్లాలోనే చేనేత కార్మికులకు అందుబాటులోనే చేతినిండా పని కలిపిస్తూ గుండాల చేనేత సహకార సంఘం లాభాల బాటలో నడుస్తున్న ఏకైక సొసైటీనని కొనియాడారు. సంఘం చైర్మన్ దుడక ఉప్పలయ్య సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీలు లబ్ధిదారులకు అందుతున్నాయని, ఇక్కడ కార్మికుల ఐక్యతతో అధునాతన డిజైన్లతో వస్త్రాలను నేటి పోటీ ప్రపంచంలో ఇంత మంచి వస్త్రాలు తయారు చేస్తున్న కార్మికులను అభినందిస్తున్నామన్నారు. ఇంతమంది కార్మికులకు ఉపాధి చూపుతున్న ఈ సొసైటీకి నా వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. అనంతరం కార్మికులకు బోనస్ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీవో శ్రీనివాస్, చేనేత సంఘం ప్రతినిధులు పాసికంటి లక్ష్మీనరసయ్య, చిందం ప్రకాష్, మంచం యాదగిరి, శ్రీపతి సత్యనారాయణ, ఏలే హరికృష్ణ, కూరపాటి రవి, సంచ నరసమ్మ, దుడక సత్యనారాయణ, దోర్నం రమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత కంటి వైద్య శిబిరము

**భువనగిరి (ప్రభాతవార్త):**



గిరిజన సంక్షేమ శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ భువనగిరి వారి సంయుక్త నిర్వహణలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో 110 విద్యార్థినీలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 8 మంది విద్యార్థినీలకు కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి టి.నాగిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్లు డాక్టర్ జయశ్రీ, రాంబాయి, సిరాజొద్దీన్లు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):**

గౌరెల్లి నుండి భద్రాచలం వరకు పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాల మీదుగా పోతున్న నాలుగు లైన్ల రోడ్డులో అనేక మంది రైతులు భూములు కోల్పోతున్నారని, భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుతము బహిరంగ మార్కెట్లో ఉన్న రేటును రైతులకు చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో సీపీఎం 10 గ్రామ శాఖ మహాసభ గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన సీపీఎం గ్రామ కార్యాలయంలో జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెడుతున్న రైతాంగం ప్రజల అవసరాల కోసం ప్రాజెక్టులు కట్టిన, కాలువలు తీసిన, రోడ్డు వేసిన తమ కుటుంబాలు మొత్తం భూమి మీద ఆధారపడి జీవిస్తున్న తమ భూములను ప్రభుత్వానికి ఇస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కానీ పాలకులు ఇదే అదునుగా భావించి రైతాంగం నుంచి సేకరిస్తున్న భూములను మాత్రం సరైన నష్టపరిహారము ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల జీవితాలతో ఆటలాడకుండా ప్రజల అవసరాల కోసం రైతుల దగ్గర తీసుకుంటున్న భూములకు ఎకరానికి రెండున్నర కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో ఈ ప్రాంత రైతాంగాన్ని సమీకరించి రోడ్డు కోసం భూమి సేకరణ చేయకుండా అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ మహాసభలో సీపీఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, అందెల జ్యోతి పాల్గొని మాట్లాడగా గ్రామ శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, సభ్యులు పైళ్ల గంగారెడ్డి, పైళ్ల మల్లారెడ్డి, అందెల యాదయ్య, అందెల అశోక్, పైళ్ల లావణ్య, బాత్క బిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వరల్డ్ హార్ట్ డే

**భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):**



వరల్డ్ హార్ట్ డే సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ డాక్టర్ శాలిని గుండె యొక్క ఆరోగ్యం గురించి తెలిపారు. ప్రతిరోజు నడక, వ్యాయామం చేయాలని, పొగ, మందు సేవించరాదు, పొగ ఆకు నమలవద్ద, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. పోషక అభియాన్ మాసంలో భాగంగా ఆరోగ్యకరమైన సమతుల ఆహారం తీసుకోవాలని, హిమోగ్లోబిన్ 12 శాతం గ్రామాలపై ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీవాణి, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వస్తు సామాగ్రి పంపిణీ

**భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని కనుముకుల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పద్మావతి సమేత స్వామి దేవాలయ చైర్మన్ కోట మల్లారెడ్డి పుష్పాలత ఆధ్వర్యంలో విద్యార్థులకు వస్తు సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోట అంజిరెడ్డి, చుక్క శంకర్, చుక్క ఇస్తర్, మాజీ ఉపసర్పంచ్ పాక నరసింహ, ప్రధానోపాధ్యాయులు కళావతి, ఉపాధ్యాయురాలు లీలావతి, ఎస్ఎంసీ చైర్మన్ కోటలత తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఉన్నత విద్యా ప్రమాణాలు ఉంటాయి

## - తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆశలు నెరవేర్చాలి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అద్భుత ప్రజ్ఞతోపాటు విద్య నైపుణ్య ప్రమాణాలు ఉంటాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నమయ్య భజన మండలి గౌరవ అధ్యక్షురాలు గుండా సుశీలలు అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోని విద్యార్థులకు పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ దామెర అనంత లక్ష్మి జన్మదినం సందర్భంగా ఆమె భర్త దామెర అనిల్‌కుమార్ జ్ఞాపకార్థం రూ.20 వేలు విలువ చేసే క్రీడా దుస్తులు, పాఠశాల కళావేదికకు రూ.5 వేలు విలువ చేసే బ్యాక్ గ్రౌండ్ కర్టన్‌నుతోపాటు, జిప్సీ అనాథాశ్రమ పిల్లలకు రూ.5 వేలు విలువ చేసే ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిసు ్తందన్నారు. దాతలు అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని శ్రద్ధగా చదివి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆశలు నెరవేర్చాలని అన్నారు. విద్యార్థులకు క్రీడా దుసు ్తలు అందజేసిన దాత దామెర అనంతలక్ష్మిని ఈ సందర్భంగా పాఠశాలలో శాలువాతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానీ, వెంకటయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, చిన్నప్ప, పతంజలి శాస్త్రి, ప్రియాంక, రవి, సత్యనారాయణ, చప్పిడి బిక్షం, ఆకుల రాము, రజని, సరస్వతి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ స్మశాన వాటిక నిర్మాణంకు నిధులు మంజూరు పట్ల హర్షం

## - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన క్రైస్తవులు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో క్రైస్తవుల స్మశాన వాటిక కోసం స్థలం, ప్రహరీ, సమాధుల తోటలు నిర్మించేందుకు రూ.70 లక్షలు మంజూరు చేసిన మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నియోజకవర్గ పాస్టర్ ్స సంఘం చైర్మన్ తలకప్పల సుధాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. డాక్టర్ జి.డేవిడ్ రాజు, పాస్టర్స్ ఫెలోషిప్ మాజీచైర్మన్ రెవ.డాక్టర్ మీసా దేవసహాయంలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద క్రైస్తవుల స్మశానవాటిక నిర్మాణ పనులను వారుపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా క్రైస్తవులకు సమాధుల తోట (స్మశాన వాటిక) లేక ఇబ్బందులు పడుతున్న విషయంతెలియజేయగా వెంటనే స్పందించి స్థలంతోపాటు మొదటగా రూ.50 లక్షలు, రెండవ విడత రూ.20 లక్షలు మొత్తంగా రూ.70 లక్షల నిధులు మంజూరు చేయడం గొప్ప విషయం అన్నారు. క్రైస్తవ సమాజం మంత్రి ఉత్తమ్ కృషిని అభినందిస్తూ వారికి రుణపడి ఉంటామని తెలిపారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ.అన్నెపాక రవికాంత్, నాయకులు కె.కృపానందం , దేవ దానం, ఆమోసు, పీటర్ ఆనోక్, జాషువా, ఎస్.ప్రసాద్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా లోక్ అదాలత్ విజయవంతం

## - సీనియర్, జూనియర్ జడ్జిలు జిట్టా శ్యాంకుమార్, మారుతి ప్రసాద్

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ కోర్టుల పరిధిలో నిర్వహించిన మెగా లోక్ అదాలత్ విజయవంతం చేసిన న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు హుజూర్‌నగర్ సీనియర్, జూనియర్ జడ్జిలు జిట్టా శ్యాంకుమార్, మారుతి ప్రసాద్‌లు అన్నారు. ముఖ్యంగా కక్షిదారుల మద్య రాజీ కుదిర్చే విషయంలోనా ్యయవాదులు చేసిన కృషి మరువలేనిదన్నారు. వివిధ కేసుల్లో సంవత్సరాల తరబడి కేసులు వాదిస్తూ తమకు రావలసిన ఆదాయాన్ని కోల్పోతున్న న్యాయవాదులు ఇరు పక్షాలను ఒప్పించి రాజీ చేసే విషయంలో న్యాయవాదులు ఉత ్తమ కృషి చేశారని అన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా ఇరువర్గాలు గెలిచినట్లుగా భావించవచ ్చన్నారు. జిల్లాలో గత నాలుగు దఫాలుగా లోక్ అదాలత్ కేసుల పరిష్కార విషయంలో ప్రథమస్థానంలో నిలవడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌లో 900 క్రిమినల్ కేసులు, 18 సివిల్ కేసులు, 295 మోటార్ వాహనచట్టం నిబంధన కేసులు రాజీ కాగా ఆ కేసులను కొట్టి వేస్తూ న్యాయమూర్తులు తీర్పు చెప్పారు. వివిధ కేసుల్లో కక్షిదారులు రూ.18,85,950లు జరిమానాల రూపంలో న్యాయ స్థానానికి చెల్లించగా అట్టి పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలంటూ న్యాయవాదులు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ ్య, లోక్ అదాలత్ సభ ్యలు కాల్వ శ్రీనివాసరావు, షేక్ సైదా హుసే ్సన్, కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జున, చల్లా కృష్ణయ్య, పాలేటి శ్రీనివాసరావు, ఏజిపి నట్టె సత్యనారాయణ, రేణుకదేవి, రమాదేవి, దీపిక, సంధ్య, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరింటెంట్ పానుగోతు సైదానాయక్, ఎస్ఐలు జి. ముత్తయ్య, రామాంజనేయులు, నరేష్, పరమేష్, సైదిరెడ్డి, రవీందర్, లక్ష్మినర్స య్య, న్యాయసేవ అధికార సంస్థ సిబ్బంది శ్యాంకుమార్, సుశీల తదితరులు పా ల్గొన్నారు.

# చిన్నారులకు విద్యను అందించడంలో అంగన్వాడిల పాత్ర గొప్పది

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



చినా ్నరులకు ఇంటి వద్దే ఏర్పాటు చేసిన అంగన్వాడి పాఠశాలల ద్వారా విద్యను అందించడంలో అంగన్వాడి కార్యకర్తల పాత్ర గొప్పదని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో జాతీయ పోషణ మాస ఉత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మ మాట- అంగన్వాడి బడి బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాల్లోని చిన్నారులకు విద్యను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అంగన్వాడి స్కూల్స్‌ను మోడల్ స్కూల్ ్సగా తీర్చిదిద్దేందుకు కృషి చేసు ్తందన్నారు.ఎస్ఐ జి.ముత్తయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఐసిడిఎస్ ద్వారా నిరుపేదల చిన్నారులకు అక్షరభ్యాసాలు నేర్పుతున్నారని ప్రశంసించారు. అంగన్వాడి పాఠశాలలు ఏర్పడిన తర్వాత మాత శిశుమరణాలు తగ్గాయన్నారు. ఐసిడిఎస్ సిడిపివో వెంకటలక్ష్మి మాటా ్లడుతూ సెప్టెంబర్ మాసంలో ప్రతి అంగన్వాడి సెంటర్‌లో పోషణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్య సిబ్బంది సహకారంతో అంగన్వాడిల పరిధిలో మహిళలకు, గర్భిణీలకు, చిన్నారులకు అనేక వైద్య పరీక్షలు నిర్వహించి అందుకు అవసరమైన మెడిసిన్ అందిస్తున్నామన్నారు. అలాగే పౌష్టికాహారం తీసుకోవడం, ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు జరిగేలా చైతన్య ం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పుష్పలత, ఏపిఎం స్వరూపరాణి, ప్రియదర్శినీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రవీందర్, సీనియర్ అసిస్టెంట్ ఎ.రవికుమార్, కౌన్సిలర్లు గాయత్రి భాస్కర్, త్రివేణి, విజయ, అమరబోయిన సతీష్, గంగరాజు, హెల్త్ సూపర్‌వైజర్ ఇందిరాల రామకృష్ణ, సెక్టా ర్ సూపర్‌వైజర్లు పి.రేవతి, బి.రమాదేవి, వి.నిర్మల, వసంతలక్ష్మి, రాజ్యలక్ష్మి, యశోద, సునీత, పద్మ, ఉపేంద్రమ్మ, వై.రాజేష్, హెల్త్ సిబ్బంది, ఏఎన్ ఎం, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, గర్భిణీలు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# క్రిస్టియన్ మైనార్టీ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటి ఎన్నిక

## - అధ్యక్షులుగా శామ్యూల్ గుండు ఎన్నిక

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటి ఎన్నిక శనివారం పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీలోని బేతెల్ గాస ్పల్ చర్చినందు జిల్లా కమిటి అధ్యక్షులు మీసాల గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా శామ్యూల్ గుండును ఏకగ్రీవంగా ఫాస్టర్లు ఎన్ను కున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాస్టర్ యెహోషాపాతు, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.దాసుబాబు, సెక్రటరీగా జాన్‌పాల్, జాయింట్ సెక్రటరీగా జీవన్‌కుమార్, గౌరవసలహాదారులుగా దేవ సహాయంతోపాటు పలువురు కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శామ్యూల్ గుండు మాట్లాడుతూ పాస్టర్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల పాస్టర్స్ పాల్గొన్నారు.

# రైతులు దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సంఘంలోని రైతులకు దీర్ఘకాలిక రుణాలు మంజూరైనందున రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయం నందు జరిగిన అర్ధవార్షిక సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జక్కుల నరేందర్ మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల కాలంలో సంఘం యొక్క లాభనష్టాలు, రైతుల రుణమాఫీ వివరాలు, కొత్తరుణాల మంజూరు వివరాలు సభ్యులకు తెలిపారు. అలాగే గత నెలలో వచ్చినటువంటి అకాల వర్షాల వలన గోదాంలోని ఎరువులు తడవడం వలన జరిగిన ఆస్తి నష్టాన్ని వివరించారు. సంఘం నందు రైతుల వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, పురుగుల మందులు సంఘం ద్వారా రైతులకు తక్కువ ధరకు అందిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, ఇందిరాల లక్ష్మి, జక్కుల మల్లమ్మ, గొలుసు శ్రీను, దుగ్గి బ్రహ్మం, కందుల పద్మ, లచ్చీరాంనాయక్, రాయల వెంకటేశ్వర్లు, సెక్రటరీ నరేందర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక ్కరి బాధ్యత అని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలతలు కోరారు. వాసవి, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో సపోటా గింజలు, కుంకుడు గింజలు, రావి తదితర గింజలతో తయారు చేసిన సీడ్ బాల్స్‌ను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ సేవ కార్యక్రమాలతోపాటు పర్యావరణ పరిరక్షణకు వాసవి క్లబ్ నడుం బిగించడం గర్వించతగ్గ విషయం అన్నారు. ప్రకృతి పరిరక్షణ ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం ఏర్ప డుతుందన్నారు. అధ్యక్షులు గెల్లి లక్ష్మినరసింహారావు, ప్రసన్న లక్ష్మి, ప్రధాన కార్యదర్శులు జూలురు అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్లూరు శ్రీనివాస్, జ్యోతి, సభ్యులు రజిత, విజయలక్ష్మి, తేజు, శ్రీను, లోక్‌సాయి, లోకేష్, యశస్విని, నందిని, తేజస్విని పాల్గొన్నారు.

# హైడ్రా పేరా తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

మోత్కూర్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలు పేరా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేయకుండా హైడ్రా పేరా బఫర్ జోన్ల పేరా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పేద ప్రజల కన్నీళ్లను కండ్ల చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్ రెడ్డి , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ తీవ్రంగా విమర్శించారు. శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. 6 గ్యారంటీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళలకు నెలకు రూ.2500 ఉచితంగా ఇస్తామని, రైతు బంధువులు రూ.15వేలు కేటాయిస్తామని, కేటాయించకుండా రైతుబంధులు అమలు చేయలేదని, కనీసం రైతు బీమాను కూడా అమలు చేయకుండా రుణమాఫీని కూడా రూ.2లక్షలు చేయకుండా ప్రజలను, రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మడం లేదని ఆయన అన్నారు. కనీసం పంట నష్టాన్ని అంచనా వేయకుండా, కళ్యణ లక్ష్మి కంద తులం బంగారం ఇస్తానని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని మాయ మాటలు పలికి, ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కేవలం హైడ్రా పేరా బఫర్ జోన్ల ఏరా ప్రజలను మోసం



చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కోరారు. కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంపై కక్షదోనిగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప ప్రజల సంక్షేమాన్ని కోరి సంపూర్ణంగా రైతులకు రుణమాఫీ, రైతుబంధు మమిళలకు రూ.2500 పెన్షన్లు రూ.4వేలు పెంచుతామన్న మాట కూడా అమలు చేయకుండా గ్రూపు పోరాటాలు వర్గ పోరాటాలు తప్ప జిల్లాలో కాంగ్రెస్ వరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గజ్జి మల్లేశం, విష్ణు, కొండ సోమలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ పరిది లోని రైతు సహకార సంఘం ప్రాంగణంలో జరిగే 56వ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయ ాలని రైతు సహకార సంఘం చైర్మన్ పూలపూడి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి రైతుల సలహాలు, సూచనలు, సహకార సంఘానికి అవసరమని ఆయన అన్నారు. ఈనెల సోమవారం జరిగే సర్వసభ్య సమావేశానికి సంఘ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు హాజరై వారి యొక్క సలహాలు, సూచనలు ఇచ్చి సహకార సంఘం బలోపేతానికి సూచనలు ఇచ్చి సహకార సంఘం బలోపేతానికి వారి సలహాలు, సూచనలు అందించాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

తిరుమలగిరి 28 ప్రభాతవార్త



ప్రాథమిక పాఠశాల అనంతారంలో అనంతారం గ్రామానికి చెందిన కీ.శే. శాగంటి సోమయ్య రిటైర్డ్ కండక్టర్ జ్ఞాపకార్థం వారి కుమార్తె మాధవిలత సంపత్ మరియు కుమారుడైన శాగంటి మహేందర్, మహేష్ మరియు శాగంటి రమణాదేవి, సమ్మయ్య మనుమడు మనుమరాలు బంధుమిత్రుల సమక్షంలో 40 మంది విద్యార్థులకు సుమారు 5000 రూపాయల విలువ గల పేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రదానోపాధ్యాయులు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ ఎందరో జీవితాలను తీర్చిదిద్దారన్నారు. ఇది ఆయన చేసుకున్న మేలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే ప్రతిజ్ఞ

తిరుమలగిరి 28 ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి పురపాలక ఆధ్వర్యంలో శనివారం నాడు శుభ్రత కార్యక్రమాలు నిర్వహి ంచారు. పురపాలక ఆధ్వర యంలో బాలురుల గురుకుల పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటాలి, పెంచాలని అన్నారు. చెట్లు నాటడం వలన కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

తిరుమలగిరి 28 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయం నందు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి పురపాలక సంఘం కార్యాలయ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు హాజరై వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది నిత్యం రోడ్లపై ఉంటూ రోడ్లన్ని క్లీన్ చేస్తుంటారని వారు ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని వారన్నారు. పరిసరాలు శుభ్రం చేస్తూ ఉంటూ వారు కూడా వారి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి డాక్టర్ మల్లెల వందన, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ అఖిల, ఏఎన్ఎంలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డిఈవో

తిరుమలగిరి 28 ప్రభాతవార్త



జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరిని శనివారం నాడు సందర్శించి మధ్నాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎఫ్ఏ టు పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పేపర్లు పరిశీలించి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించడానికి తగు సూచనలు చేశారు. అనంతరం మోడల్ స్కూల్‌ను సందర్శించారు. అనంతరం మండల వనరుల కేంద్రంలో నిర్వహించబడుతున్న జాలి ఫోనిక్స్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ క్లాసులను పరిశీలించారు. వీరి వెంట మండల విద్యాధికారి శాంతయ్య, మండల నోడల్ అధికారి దామెర శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## చిన్న పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక శక్తి టీకాలను ఇవ్వాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

చిన్న పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక శక్తి టీకాలను ఇవ్వాలని వ్యాధి నిరోధక శక్తి టీకాల జిల్లా అధికారి డాక్టర్ రామకృష్ణ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. డీ ఫ్రిడ్జ్ టెంపరేచర్‌ను పరిశీలించారు. మెయింటెనెన్స్ చేయడం గురించి అవగాహన కలిగించారు. అనంతరం స్టాప్‌తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. చిన్న పిల్లలకు బుధ, శనివారాల్లో వ్యాధినిరోధక శక్తి టీకాలను పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుచిరారెడ్డి, డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్, డాక్టర్ రాహుల్, సిహెచ్ఓ రాజయ్య, పిహెచ్ఎన్ బిస్మిల్లాబి, హెల్త్ అసిస్టెంట్ సునీల్, హెచ్‌వి దయామని, ఏఎన్ఎం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ గ్రామశాఖ భరోసా

అడ్డగూడూరు ప్రభాతవార్త:



జూనియర్ లైన్మెన్‌గా విధులు నిర్వహించే మండల పరిధిలోని చిర్రగూడూరును చెందిన షేక్ మోసీన్ పాషా(25) 8 నెలల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లి చికిత్స పొందుతూ ఇటీవల మరణించారు. శనివారం ఆ గ్రామ కాంగ్రెస్ గ్రామశాఖ తరపున రూ.31వేలు ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ హనుమంతరావు, మాజీ వార్డు సభ్యులు మందుల సోమయ్య, నాయకులు కూటికంటి రమేష్, చిత్తలూరు కృష్ణ, కోడారి ఉపేందర్, శీల లింగమల్లు, చిత్తలూరి లింగయ్య, దర్శనాల యాదగిరి, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఇటీవల ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన సబిత శనివారం సందర్శించారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. త్రైమాసిక సమయ పట్టిక అనుకూలంగా సిలబస్ పూర్తయిందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ, ఎల్‌డిపి క్రాంతికుమార్, సీఆర్పి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఓటర్ల తొలి జాబితా ఖరారు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీ ఓటర్ల తుది జాబితాను ఖరారు చేసి అన్ని గ్రామ పంచాయతీలతోపాటు ఎంపీడీవో కార్యాలయంలో నోటీస్ బోర్డుపై అతికించామని ఎంపీడీవో శంకరయ్య శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు

మోత్కూర్ ప్రభాతవార్త:

పోషణ్ అభియాన్, పోషణమాసంని పురస్కరించుకొని శనివారం అంగన్వాడీ కేంద్రం మోత్కూర్ మున్సిపాలిటీ 1లో తల్లులకు మోత్కూర్ పరిధిలోని అంగనివాడీ ఉపాధ్యాయురాలు అందరూ కలిసి గర్భిణీ స్త్రీలకు చీర సారెలతో శ్రీమంతం, ఆరునెలల పిల్లలకు అన్నప్రసాన్నము జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత, ఐసిడిఎస్ ఆఫీసర్ జ్యోస్న, మండల సూపర్వైజర్ జ్యోతి, మండల వైద్యాధికారి అమరావతి, సూపర్‌వైజర్ ఊర్మిల, ఏఎన్ఎం సైదమ్మ, కంరు మునిస, అంగన్వాడీ టీచర్స్ ఎం.సునీత, జయశ్రీ, సుమలత, నర్సమ్మ, మంజుల, సంగీత, సువర్ణా, ఆయాలు యకలక్ష్మీ, వినోద, జ్యోతి, బుచ్చమ్మ పాల్గొన్నారు.



## ఘనంగా భగత్ సింగ్ జయంతి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)*

నా ప్రాణం కన్నా స్వాతంత్ర్యమే ప్రధానం అని చెప్పి ఉరిశిక్షను స్వేచ్ఛగా ఆస్వాదించిన మహానుభావుడు భగత్ సింగ్ 117వ జయంతిని శనివారం



ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఆయన చిత్రపటానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకట్, కొండూరు జానయ్య, ఆవుల శ్రీను, శాంతయ్య, వెంకటాచారి, ఉపేంద్రచారి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)*

నవయుగ వైతాళికుడు, కవి, చ క్రవర్తి, జాతీయ ఉత్తమ రచయిత అవార్డు గ్రహీత శ్రీ గుర్రం జాషువా 129వ జయంతిని శనివారం స్థానిక



అరిబండి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చి త్రపటానికి పలువురు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మద్దినాగేశ్వరరావు, మాజీ ఎంపిపి పారేపల్లి శేఖర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు, బచ్చలకూరి సుందర్‌రావు, కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, ఇంజమూరి వెంకటయ్య, జిలకర రామస్వామి, రాపోలు నవీన్, నీలా రామ్మూర్తి, చిలకరాజు శ్రీను, అశోక్ తదితరులుపాల్గొన్నారు.

## ఓటరు తుది జాబితా విడుదల

*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)*

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 19 గ్రామ పంచాయితీలు, 168 వార్డులకు సంబంధించిన ఓటరు తుది జాబితాను శనివారం ఎంపిడివో సోమ సుందర్‌రెడ్డి, ఎంపివో హరిసింగ్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయితీలలో అధికారులు ఓటరు జాబితాను అందుబాటులో ఉంచారు.మండలంలో మొత్తం 21,797 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 10,584, మహిళలు 11,213 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా మండలంలోనిదిర్శించర్ల గ్రామంలో 3260 మంది ఓటర్లు ఉన్నారు. అతి తక్కువగా యల్లారం గ్రామంలో కేవలం 292 మంది ఓటర్లు ఉన్నారు. గతంలో ఉన్న విధంగానే ఈ సారి కూడా పురుష ఓటర్ల కంటే 629 మంది మహిళ ఓటర్లే అత్యధికంగా ఉన్నారు.



## సాయిబాబాకు భక్తుల నీరాజనాలు

### - సాయి నామస్మరణతో మార్మోగిన మందిరాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)*

శ్రీ షిర్డీ సాయిబాబా జన్మదినం సందర్భంగా మండలంలోని శ్రీషిర్డీ సాయి మందిరాలు ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి నామస్మరణలతో మార్మోగాయి. షిర్డీ సాయి జన్మదినం పురస్కరించుకొని మున్సిపాల్టీ పరిధిలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరాలయ ప్రాంగణంలోని సాయి మంది



రంలో తెల్లవారుజాము నుండే స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయ పూజారులు ఉగ్రదండి శివప్రసాదశర్మ, రవికుమారశర్మల ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, అనంతరం ఉదయం కాగడ హారతితోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా



వారి జన్మదినం సందర్భంగా స్థానిక ప్రముఖ వ్యాపారులు భువనగిరి అంజయ్య, గజవెల్లి వెంకటేశ్వర్లు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించగా మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, అనంతుల సత్యనారాయణ, ఊటుకూరు నటరాజు, పోతుగంటి సత్యనారాయణ, కందిబండ శ్రీనివాస్‌రావు, గోపాలకృష్ణ, మాశెట్టి సైదయ్య, చిత్తనూరు సత్యనారాయణ, గోళ్ల సుధాకర్, వెంపటి వెంకన్న, తడకమళ్ల పరమేశం, గజవెల్లి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా 41 రోజుల పండుగ మహోత్సవం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)*

ఓం శ్రీస్వామియే శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప శరణం,..శరణు ఘోషలతో నూతనంగా నేరేడుచర్ల పట్టణంలో నిర్మించిన ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణం మార్మోగింది. పట్టణ శివారులో స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి విరాళంగా ఇచ్చిన స్థలంలో దాతల సహకారంతో నిర్మించిన అయ్యప్ప ఆలయం శనివారానికి 41రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా లింగాల గ్రామ వేద పండితులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మలచే ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, గోపూజ తదితర పూజా కార్యక్రమాలు సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. భక్తులు పలువురు దంపతులు పీటలపై కూర్చోని సామూహికంగా హోమం కార్యక్రమాలు జరిపించారు. ఆలయ శాశ్వత కమిటి చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, గురుస్వామి చిన్నపల్లి శ్రీనివాస్, భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు బచ్చలకూరి ప్రకాష్, అలక సరిత, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొణతం చినవెంకటరెడ్డి, ఎస్ఎ రవీందర్‌నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కొన్మిలర్లు రణపంగ నాగయ్య, లలిత నాగవేణిలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యారవ సురేష్, నాగండ్ల శ్రీధర్, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, యామిని వీరయ్య, ఆకారపు వెంకటేశ్వర్లు, పూర్ణచం ద్రారెడ్డి, చిట్యాల శ్రీను, ఐల శ్రీను, లక్ష్మారెడ్డి, దుర్గారావు, కిషోర్, సతీష్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన ఫైనల్ ఓటర్ల జాబితాలు ప్రదర్శన

*మేళ్లచెరువు సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మేళ్లచెరువు గ్రామ పంచాయితీలో, వెంకట రామాపురంలో, ఎర్రగట్టు తండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లాతండా, కప్పలకుంట తండా, మంగలికుంట తండా,



కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురం తండా, రామాంజనేయ తండా గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో శనివారం ఫైనల్ ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలంతా తమ తమ ఓట్లను ఫైనల్ ఓటర్ల జాబితాలో పరిశీలించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపివో తిరునగరు గోపి, అబ్దుల్ సుభానీ, గోపిశెట్టి చంద్రకళ, చక్రవర్తి, ఈశ్వరమ్మ, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, గుగులోతు నాగలక్ష్మి, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, మూనావత్ శ్రీనివాసరావు, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డి, అన్ని గ్రామ పంచాయితీల సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఏకాదశి అర్చనలు, నగర సంకీర్తనలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)*



స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామాలయంలో, శ్రీవిజయ గణపతి దేవాలయంలో శనివారం ఏకాదశి సంద ర్భంగా ప్రత్యేక అర్చనలు, నగర సంకీర్తనలు, పంచామృత అభిషేకములు, సహస్ర నామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడి సేవలు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవం గా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుం జయశర్మ, నరగిరినాథుని రంగబట్టరాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బొర్రా రాజగోపాలం, జ్యోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజివెంక టనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చామకూరి రామస్వామి మృతి కుటుంబానికి తీరని లోటు

*పెన్‌పహాడ్,28సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతాపార్టీ మండల నాయకులు చామకూరి వెంకటేష్ గౌడ్ తాత చామకూరి రామస్వామి గౌడ్ అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందగా, శనివారం ఆయన మృతదేహానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులకుతన ప్రగాఢ సానుభూతి తెలిపారు.సంతాపం తెలిపినవారిలో మండల బిజెపి నాయకులు తూముల సాయి ప్రసాద్,స్థానిక బిజెపి నాయకులు,తదితరులు ఉన్నారు.

# ములకల జయమ్మ కుటుంబం నుండి రక్షణ కల్పించాలి

## -భౌతిక దాడులు దిగి భయబ్రాంతులకు గురి చేస్తున్నారు
## -మురికి కాల్వపై ఉన్న రాళ్లను తొలగించి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారు
## -లైన్‌వాడ వాసుల ఆవేదన

నల్లగొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ లైన్ వాడకి చెందిన ములకల జయమ్మ కుటుంబంపై చర్యలు తీసుకోవాలని అదే బజారుకు చెందిన ములకల నాగలక్ష్మి, రేష్మా బేగం ప్రభుత్వ అధికారులను కోరారు. శనివారం వారు మాట్లాడుతూ లైన్ వాడకు చెందిన ములకల జయమ్మ ఆమె కూతురు ములకల విద్యాజ్యోతిలు కాలనీలో అందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. తరచుగా అందరితో పంచాయతీలు పెట్టుకుంటు న్నారని అన్నారు. తమ ఇంటి పక్కన ఉన్న మురికి కాల్వపై ఉన్న రాళ్లను తొలగించడానికి వాళ్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గత 20 సంవత్సరాల నుంచి రాళ్లు మురికి కాలువపై ఉన్నాయని అన్నారు. రాళ్లను తొలగిస్తే తమ ఇళ్లు కూలిపోవడమే కాకుండా తమ ఇంటి వెనకాల ఉన్న వీధి వాళ్లకు రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని అన్నారు. మురికా కాల్వపై వేసిన పెద్దపెద్ద బండ రాళ్లు రాకపోకలకు అనుగుణంగా ఉన్నాయని అన్నారు. వాటిని జయమ్మ కుటుంబం తొలగించడం సరికాదని అన్నారు. ములకల జయమ ఆమె కూతురు ములకల విద్యాజ్యోతి సైకోలాగా ప్రవర్తిస్తున్నారని ఎవరిపై పడితే వారిపై దాడులకు దిగుతున్నారని అన్నారు. ఈ విషయంలో మున్సిపాలిటీ అధికారులు, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే పోలీస్ అధికారులు కానీ పోలీసులు గాని పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వార్డుకు చెందిన కౌన్సిలర్ గతంలో తమ ఇంటి పక్కన సీసీ రోడ్డు వేస్తామని చెప్పిన కూడా జయమ్మ ఆమె కూతురు విద్యాజ్యోతి అడ్డుకు న్నారని అన్నారు. కౌన్సిలర్లపై కూడా వారు భౌతికదాడులకు దిగుతున్నారని అనా న్నరు. ములకల జయమ్మ మూలంగా లైన్‌వాడలో నివసించే పరిస్థితి లేదని అన్నారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని తమ ఇంటి పక్కన ఉన్న వీధి గుండా ఉన్న రాళ్లను తీసివేయకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌వాడకు చెందిన ములకల నరహరి, సత్తయ్య, పరమేశ్వరమ్మ, ములకల మురహరి తదితరులు పాల్గొన్నారు.





# పల్లె గల్లా...ఖాళీ..!!

## -గ్రామపంచాయతీ నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు
## -గాడి తప్పిన పాలన..?

ప్రభాతవార్త - నల్లగొండ:

గ్రామపంచాయతీలను నిధుల కొరత వేధిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని నెలలుగా పంచాయతీలకు నిధులు విడుదల చేయక పోవడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ముఖ్యంగా ఆదాయ వనరులు అంతగా లేని చిన్న పంచాయతీల్లో కనీసం కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితి. గ్రామపంచాయతీల్లో స్వచ్ఛదనం - పచ్చదనం, త్వరలో నిర్వహించే బతుకమ్మ, దసరా పండుగ సంబరాలకు నిధులు లేమి సమస్యగా మారనుందని పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**గాడి తప్పిన పాలన...**

ప్రగామపంచాయతీల్లో ప్రభుత్వం ఫిబ్రవరి 2న ప్రత్యేకాధికారులను నియమించింది. నిధుల లేమి, సిబ్బంది జీతాల చెల్లింపులో జాప్యం కారణంగా పంచాయతీ పాలన గాడి తప్పుతుంది. గ్రామాల్లో పారిశుధ్యం, మురుగు కావల్లో పూడికతీత, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి పైప్‌లైన్‌ల లీకేజీలు, ట్రాక్టర్లకు డీజిల్ కొరత ఇలా అనేక సమస్యలు రాజ్యమేలుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ప్రత్యేకాధికారులు సైతం చేసేదేమి లేక పంచాయతీలను పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**జాడలేని ఎస్‌ఎఫ్‌సీ నిధులు.....**

ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు కొద్దిమేర గ్రామపంచాయతీ ఖాతాల్లో జమయ్యాయి. వాటితో పంచాయతీ కార్యదర్శులు కొన్ని నెలలుగా నెట్టుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎస్‌ఎఫ్‌సీ నిధులు సైతం గత కొన్ని నెలలుగా విడుదల కాలేదు. గతంలో సర్పంచ్‌లు గ్రామాల్లో చేసిన పనులకు సైతం బిల్లులు చెల్లించాల్సి ఉంది. బ్లీచింగ్, వీధిలైట్లు, చేతిపంపుల సామాగ్రి కొనుగోలు, పంచాయతీ నిర్వహణ ఖర్చులు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో ప్రత్యేకాధికారులు పంచాయతీ పాలనను పెద్ద పట్టించుకోవడం లేదు. దీంతో పూర్తి స్థాయిలో బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులపై పడటంతో వారు అప్పులు చేసి పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

# ఆదోని వెంకటరమణరావును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహాన్ని అందించాలి

## -మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ - ప్రభాతవార్త:

ప్రముఖ సైబర్ నేరాల విశ్లేషకుడు ఐక్యరాజ్యసమితి అకాడమిక్ కౌన్సిల్ సభ్యుడు, నల్లగొండ పట్టణం వీటి కాలనీకి చెందిన ఆదోని వెంకటరమణరావుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహాన్ని అందించాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి శనివారం తెలిపారు. అంతర్జాతీయ సైబర్ నేరాలను నివారించేందుకు, అరికట్టేందుకు గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. వెంకట్ అంతర్జాతీయ సైబర్ చట్టాల అవశ్యకతను సైబర్ ప్రాజెక్టును ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ పంపించడం జరిగింది. ఇటీవల ఆగస్టు 2024 ఐక్యరాజ్యసమితి, వెంకట్ సుదీర్ఘ పోరాటాన్ని సమర్థించి అంతర్జాతీయ నేరాల చట్టాన్ని రష్యా ప్రతిపాదించగా ఐరాస ఆమోదించిందన్నారు. వెంకట్ గత కొన్ని సంవత్సరాలుగా ఐరాస ప్రతిపాదించిన అంతర్జాతీయ సైబర్ నేరాల నివారణ చట్టానికి తనవంతు కృషిని అభినందిస్తూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ కెనడా అభినందన పత్రాన్ని పంపించింది. వెంకట్ భారత ప్రభుత్వం తరపున 2017లో అంతర్జాతీయ ఎన్నికల పరిశీలకుడిగా నేపాల్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులుగా వనిచేశారు. యూరోపియన్ యూనియన్ ద్వారా 2019 అంతర్జాతీయ క్యాడర్ పార్లమెంటు ఎన్నికల పరిశీలకుడిగా గుర్తింపు పొందారు. గత కొన్ని సంవత్సరాలుగా అంతర్జాతీయ సైబర్ నేరాల నిరోధక చట్టం గురించి తీవ్రమైన కృషి సలుపుతున్న వెంకట్ నీ అభినందిస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వారు ప్రతిపాదించిన సైబర్ నేరాల నిరోధక చట్టాలపై గుర్తింపు రావడం పట్ల తాము గర్వపడుతున్నామని తెలిపారు.



# చిన్న వయస్సులోనే చిరునవ్వుతో ఉరికంబం ఎక్కిన మహనీయుడు భగత్ సింగ్

## -డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మల్లం మహేష్

నల్లగొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయస్సులోనే చిరునవ్వుతో ఉరికంభం ఎక్కిన మహనీయుడు భగత్‌సింగ్ అని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మల్లం మహేష్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ పట్టణ కేంద్రంలో



సూర్యకిరణ్ మానసిక వికలాంగుల బాలుర పాఠశాలలో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ రాష్ట్ర బంగా గ్రామంలో విద్యావతి, కిషన్ సింగ్ దంపతలకు జన్మించారు. జలియన్ వాలాబాగ్ దురాగతం నాటికి 12 సంవత్సరాల వయస్సున్న భగత్ సింగ్ బ్రిటీష్ వారి అకృత్యాలు చూసి చలించే దేశవ్యాప్తంగా విద్యార్థులను కలిసి బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై తిరుగుబాటు ప్రకటించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. డీవైఎఫ్ఐ భగత్‌సింగ్ కలలుగా ఉన్నా మన సమాజం కోసం యువతను చైతన్య పరుస్తూ విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలపై పోరాటం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డీవైఎఫ్ఐ నల్లగొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తీక్, గుండాల నరేష్, డీవైఎఫ్ఐ నాయకులు కార్లపూడి రాము, గద్దపాటి రఘువర్ధన్, జగదీష్, సుకుమార్, కిరణ్ రావణ్, అశోక్, చంటి తదిరతులు పాల్గొన్నారు.

# లండన్ పర్యటనకు వెళ్ళిన ఎమ్మెల్యే వేముల

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విదేశీ పర్యటనకు బయలుదేరి



వెళ్ళారు. శుక్రవారం రాత్రి శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు వెళ్ళారు. విదేశీ పర్యటనకు వెళ్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశంకు విమానాశ్రయంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాటం వెంకటేశంతో పాటు చిట్యాల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు వీడ్కోలు పలికారు. ఎమ్మెల్యే వెంట ప్రవాస భారతీయుడు దుబ్బాక అమరేందర్‌రెడ్డి వెళ్ళారు.

# అంగన్‌వాడీ కేంద్రాలలోనే నాణ్యమైన పౌష్టికాహారం

పెద్దవూర, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

అంగన్‌వాడీ కేంద్రాలలోనే నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని అనుముల ప్రాజెక్టుల మహిళా శిశు సంక్షేమ చలకుర్తి సెక్టార్ సూపర్ వైజర్ గౌసియాబేగం అన్నారు. శనివారం మండలంలోని నాయినవానికుంట అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పూర్వ, ప్రాథమిక విద్య అందిస్తున్నామని తెలిపారు. అలాగే పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు పాలు, మురుకుల, బాలామృతం, గుడ్లు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు అంజమ్మ, నారాయణమ్మ, రమణ, పద్మ, శారద, లక్ష్మి, శాంతమ్మ, ఉమ, యాదమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.